జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :175 | పేజీలు 8 | వెల : 5 | మార్చి 11 మంగళవారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## వరంగల్ జిల్లాలో లక్ష ఎకరాల్లో నీరందక
# ఎండిన పంటలు

**దేవాదుల నీటిని విడుదల చేయకుండా తాత్సారం**

**చెరువులు నింపి నీరివ్వడంలో రేవంత్ సర్కార్ విఫలం**

**మీడియా సమావేశంలో హరీష్ రావు విమర్శలు**



జనగామ: ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పంటలు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదన్నారు. నీరందక ఎండిన పంటలకు ఎకరాకు 20వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఎండల వల్ల పంటలు ఎండిపోతుంటే కేసీఆర్, హరీశ్‌రావు సంతోషపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎండలు కొట్టాయని.. కానీ ఆనాడు పంటలు ఎందుకు ఎండలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ రోజే ఎందుకు ఎండిపోతున్నాయని నిలదీశారు. కేసీఆర్ పాలనలో మండుటెండల్లో కూడా వాగులు, వంకలు, చెరువుల్లో నీళ్లు ఉండేవని.. ఒక్క ఎకరం కూడా ఎండకుండా పండిందని గుర్తుచేశారు. పాలన చేతగాక ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని విమర్శించారు. దేవాదుల ఓ అండ్ ఎం కాంట్రాక్టర్‌కు రూ.7వేల కోట్ల బిల్లులు చెల్లించక పోవడం వల్ల 33 రోజులపాటు పంపుల మోటర్లు ఆన్ చేయలేదని హరీశ్‌రావు తెలిపారు. 33 రోజులు దేవాదుల పంపుల మోటార్లు ఆన్ చేసి ఉంటే రిజర్వాయర్లు నిండేవని.. పొలాలకు నీళ్లు వచ్చేవని తెలిపారు. రేవంత్ రెడ్డి చేసిన తప్పును ప్రకృతి మీద మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నీళ్లు ఇవ్వద్దని మోటార్లకు అడ్డంగా హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు నిల్చున్నారా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు.

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు



2లో..

**నేడు నామినేషన్ల పరిశీలన..13న ఉపసంహరణ**

**రెండు తెలుగు రాష్ట్రాల్లో పది స్థానాలకు పోటీ**

**పోటీ లేకపోవడంతో ఏకగ్రీవం అయ్యే అవకాశం**

తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు గాను మూడు స్థానాల్లో కాంగ్రెస్ తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఖరారయ్యాయి.

## తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయ్



2లో..

**అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం**

**అబద్ధాలతో పాలనను సాగించలేం**

**ఫార్ములా కేసులో మళ్లీ నోటీసులు వచ్చే అవకాశం**



2లో..

## గ్రూప్-1 పరీక్షల ఫలితాలు విడుదల



2లో..

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు నామినేషన్లు

**టీడీపీ నుంచి ముగ్గురు నామినేషన్ దాఖలు**

**బీజేపీ నుంచి సోము వీర్రాజు నామినేషన్**


**హాజరైన మంత్రులు లోకేశ్, అచ్చన్నాయుడు**

## ప్రణయ్ హత్యకేసులో బాధితులకు న్యాయం: రంగనాథ్



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. హత్య జరిగిన సమయంలో జిల్లా ఎస్పీగా పనిచేసిన రంగనాథ్ ఈ తీర్పుపై స్పందించారు. ఈ కేసులో కీలక విషయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. ఆలస్యం అయినా.. బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని చెప్పడానికి తాజా తీర్పు నిదర్శనం అన్నారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన అధికారులు, సాక్షులకు ఆయన అభినందలు తెలిపారు. ప్రస్తుతం రంగనాథ్.. హైడ్రా కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## ప్రభుత్వ సేవల్లో వందశాతం
# నాణ్యత



**ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాల అమలు**

**రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాలపై చంద్రబాబు సమీక్ష**

**అమరావతి:** ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో 100 శాతం నాణ్యత కనిపించాలని, లబ్దిదారుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలు చేయడంపై అన్ని స్థాయిల్లో దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సమీక్ష చేశారు. వివిధ పథకాల అమల్లో లబ్దిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. ప్రతివారం నాలుగు శాఖలపై సమీక్ష చేస్తున్న సీఎం చంద్రబా బు...ఈ వారం రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖలోని సేవల్లో వచ్చిన రిపోర్టులపై సమీక్ష చేశారు. పదేపదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారు. కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దని అదేశాలు ఇచ్చారు. కరెప్షన్ అనేది ఒక జబ్బులాంటిదని, దీన్ని పూర్తిగా నివారించాల్సిందే అని సీఎం అన్నారు. మెరుగుపడ్డ ఆసుపత్రి సేవలుఆసుపత్రుల్లో అందించే సేవలపై రోగుల నుంచి ప్రభుత్వం అభిప్రాయం సేకరించింది. డాక్టర్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటున్నారా అన్న ప్రశ్నకు 68.6 శాతంమంది ఉంటున్నారని సమాధానమిచ్చారు. డాక్టర్ల ప్రవర్తనపై 71.7 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 65.6 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్లు రాసిచ్చిన మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా, ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అన్న ప్రశ్నల నుంచి కూడా ప్రభుత్వం అభిప్రాయాలు తీసుకుంది. ఈ విభాగంలో 65 శాతం వరకు సంతృప్తి వ్యక్తం అవ్వగా..దీన్ని మరింత మెరుగుపరుచుకోవాలి సీఎం సూచించారు. గత నివేదికలతో పోల్చుకుంటే సేవలు కొంత మెరుగు పడినట్లు చెప్పారు.చెత్త సేకరణఅదే విధంగా మున్సిపల్ సేవల నుంచి కూడా అభిప్రాయం తీసుకున్నారు. మీనుంచి రోజూ చెత్త సేకరిస్తున్నారా, మీ పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా అనే అంశాలపై సమాచారం సేకరించారు. ఈ విషయంలో 67 శాతంమంది అవును అని చెప్పారు. పలు ప్రాంతాల్లో సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు ఉన్నాయని. .వాటిని పరిష్కరిస్తున్నామని ముఖ్య మంత్రికి అధికారులు తెలిపారు .రెవెన్యూ సేవలురెవెన్యూ సేవలకు సంబంధించి మీ పాసుపుస్తకం దరఖాస్తుపై రుసుము కాకుండా ఏవైనా అదనపు ఛార్జీలు తీసుకుం టున్నారా అన్న ప్రశ్నకు అవును అని 24.95 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి విచారణ కొరకు నోటీసు ఇచ్చారా అన్న ప్రశ్నకు ఇచ్చారు అని 40.61 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారా అన్న ప్రశ్నకు 63.33 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు.



2లో..

## పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు



2లో..

## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**తొలిరోజు గవర్నర్ ప్రసంగం**

**అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి**

## సీఎం చంద్రబాబుతో బిజెపి నేతల భేటీ

**పురంధేశ్వరితో వెళ్లి కలిసి సోము తదితరులు**



**అమరావతి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సచివాలయంలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సోము వీర్రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీలో నామినేషన్ వేసిన అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి , మంత్రి సత్యకుమార్, బీజేపీ ఎమ్మెల్యేలు, నేతలతో పాటు వచ్చి సీఎంను కలిశారు. ఈ సందర్భంగా కూటమి తరఫున బిజెపికి ఒక ఎమ్మెల్సీ సీటు ఇచ్చినందుకు అభినందనలు తెలిపారు.

## నరసరావుపేట కోర్టులో పోసానికి బెయిల్



**పల్నాడు:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసుల్లో సినీ నటుడు పోసాని కృష్ణమురళీకి స్వల్ప ఊరట లభించింది. పల్నాడు జిల్లా నరసరావుపేట రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో పోసానికి బెయిల్ మంజూరు అయ్యింది. పోసానికి బెయిల్ మంజూరు చేస్తూ నరసరావుపేట జూనియర్ సివిల్ జడ్జి ఆదేశాలు జారీ చేశారు. రూ.10 వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని న్యాయమూర్తి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు నామినేషన్లు

**అమరావతి:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా తెదేపా నేతలు బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్, కావలి గ్రీష్మ నామినేషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ దఫాలో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతుండగా, ఎమ్మెల్యేల సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీయేకు అన్ని స్థానాలూ గెలుచుకునే అవకాశముంది. వెనుకబడిన వర్గాలకు చెందిన బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్.. ఎస్సీ సామాజికవర్గం కావలి గ్రీష్మకు తెదేపా అవకాశం కల్పించింది. జనసేన నుంచి నాగబాబు, భాజపా తరఫున సోము వీర్రాజు అభ్యర్థిత్వాలు ఖరారైన విషయం తెలిసిందే. ఇప్పటికే నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. తరవాత బిజెపి నుంచి సోమువీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుల కోటాలో ప్రకటించిన ఐదు శాసన మండలి సభ్యుల ఎన్నికకు కూటమికి చెందిన నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చివరి రోజైన సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ, జనసేన, బీజెపి కూటమి లోని జనసేన పార్టీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు గత శుక్రవారం నామినేషన్ దాఖలు చేయగా, టీడీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు ,బీజెపీ కి చెందిన సోమువీర్రాజు నామినేషన్లు దాఖలు చేయడంతో మొత్తం ఐదు స్థానాలకు ఐదురుగు కూటమి అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. తొలుత టీడిపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు వరుసగా బీద రవిచంద్ర, బి.టి.నాయుడు, కావలి గ్రీష్మ తమ నామినేషన్లను దాఖలు చేయగా తుదుపరి బీజెపీ కి చెందిన సోము వీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. తదుపరి ఈ నలుగురు అభ్యర్థులు తమ రెండో సెట్టు నామినేష్ పత్రాలను కూడా దాఖలు చేయడం జరిగింది. రాష్ట్ర శాసన సభ భవనంలో రిటర్నింగ్ అధికారి ,రాష్ట్ర శాసన మండలి ఉప కార్యదర్శి ఆర్. వనితా రాణికి వరుసగా తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణి ఆయా నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన పిదప ఒక్కొక్కరిచే ప్రతిజ్ఞ చేయించారు.ఎం.ఎల్.సి. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన బీద రవిచంద్రతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. నామినేషన్ దాఖలు చేసిన బి.టి.నాయుడు తోపాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరు కాగా, మరో అభ్యర్థి కావలి గ్రీష్మతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, శాసన సభ్యులు కె.లలిత కుమారి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పి. అనురాధ హాజరయ్యారు. కూటమిలోని బీజేపీకి చెందిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సోము వీర్రాజుతో పాటు రాష్ట్ర ఆరోగ్య, వైద్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. సహాయ రిటర్నింగ్ అధికారులు,ఆంధ్రప్రదేశ్ శాసన సభ సహాయ కార్యదర్శులు ఆర్. శ్రీనివాసరావు మరియు ఎం. ఈశ్వరరావు నామినేషన్ తదితర పత్రాల పరిశీనలో రిటర్నింగ్ అధికారి సహకరించారు.

# తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయ్

**హైదరాబాద్:** అబద్ధాలతో పాలన ఎక్కువకాలం సాగించలేమని.. దానిని ప్రజలు గ్రహించినప్పుడు మూల్యం తప్పదని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం నాడు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తమకు ఉన్న బలంతోనే ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్నామని తెలిపారు. అప్పుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పదేపదే అబద్ధాలు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇంకా ఎన్నేళ్లు అబద్ధాలు చెబుతారని రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల తీరు కూడా అబద్ధాలు, బుకాయింపులతోనే సాగుతుందని ఆరోపించారు. ఫార్ములా ఈ కార్ రేసులో మళ్లీ తనకు నోటీసులు ఇస్తారని అభిప్రాయపడ్డారు. ఈ నెల 16వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి.. 17వ తేదీన తనకు నోటీసులు ఇస్తారని అన్నారు. తనను విచారణకు పిలిచి నాటకాలు ఆడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్ రేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసే అని పునరుద్ఘాటించారు. ఫార్ములా ఈ కార్ రేసుకు రూ.45 కోట్లు ఖర్చు చేస్తే తప్పు అని అన్నారని కేటీఆర్ అన్నారు. మరి అందాల పోటీలకు రూ.200 ఖర్చు ఎలా చేస్తారని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఏం లాభం వస్తుందని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ మొగోడు ఒలింపిక్స్ పెడతానంటున్నాడని.. అందుకు రూ.లక్ష కోట్లు అవసరమవుతాయని తెలిపారు. బీసీలపై అంత ప్రేమ ఉంటే ఢిల్లీలో జంతర్ మంతర్‌లో కూర్చొని ఆమరణ దీక్ష చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమీషన్లు తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. కాంట్రాక్టర్లు భయపడి 20 శాతం తక్కువ చేసి చెబుతున్నారని తెలిపారు.

# గ్రూప్-1 పరీక్షల ఫలితాలు విడుదల

**హైదరాబాద్:** ఎట్టకేలకు తెలంగాణ గ్రూప్-1 పరీక్షల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మెయిన్స్ పరీక్షల ప్రొవిజనల్ మార్కులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు లాగిన్ వివరాలతో మార్కులు చూసుకోవచ్చని పేర్కొంది. 563 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్ చివరివారంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగ్గా.. 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

# పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

హైదరాబాద్: మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్‌టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలుచేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హోదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేసినట్లు సమాచారం. పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు. దీంతో రిజర్వ్‌డ్ కేటగిరీలో సీట్లు తగ్గిపోతున్నాయని, ఈ నిబంధనను మార్చాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశాన్ని పరిశీలించిన ధర్మాసనం ఇందులో విభిన్న సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని, ఎవరైనా బాధితులు వ్యక్తిగతంగా కోరితే కోర్టు ఆ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో టీజీఎడ్‌సెట్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 1వ తేదీన రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో ఎడ్ సెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో సెట్ ఛైర్మన్, కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు స్వీకరిస్తారు. రూ 250 అపరాధ రుసుంతో మే 20 వరకు, రూ.500 అపరాధ రుసుంతో మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**హైదరాబాద్:** ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజిష్టుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బ్జడెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు

## దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఇదే సమస్య లోక్‌సభలో ప్రస్తావించిన విపక్షనేత రాహుల్

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. దేశంలో ఆందోళనలు జరుగుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రావడమే కాక, ప్రశ్నలు తలెత్తుతున్నాయని దీనిపై లోక్‌సభలో చర్చలు జరగాలని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ జాబితాలపై చర్చలు జరిగాలని ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయన్నారు. సోమవారం లోక్‌సభలో జీరో అవర్ సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. 'ఓటరు జాబితాలను ప్రభుత్వం తయారు చేయడం లేదన్న మీ వ్యాఖ్యలను మేం అంగీకరిస్తాం. కానీ దీనిపై చర్చ జరగాలని మేం డిమాండ్ చేస్తున్నాం. ' అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రతో సహా ప్రతిరాష్ట్రంలో ఓటరు జాబితాలపై విపక్షాల నుంచి ఆందోళనలు వస్తున్నాయన్నారు. అంతకు ముందు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతారాయ్ ఓటర్ల జాబితాల్లో కొన్ని అవకతవలకు ఉంటున్నాయని, ఒకే ఎలెక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డు సంఖ్యలతో ముర్షిదాబాద్, బర్ధాన్ పార్లమెంట్ నియోజకవర్గాల్లోనూ , హర్యానాలోనూ ఓటరు కార్డులు ఉండటాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బయటపెట్టారని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి వర్గం దీనిపై కొత్త చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌ను కలుసుకుని ఓటరు జాబితాల్లోని తప్పులను చూపించినట్టు చెప్పారు. ఓటర్ల జాబితాలు ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించవలసి ఉందన్నారు. ముఖ్యంగా పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీల ఎన్నికలు వచ్చే సంవత్సరం జరగనున్నందున ఆయా రాష్ట్రాల ఓటర్ల జాబితాలను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల్లో ఎన్నో అవకతవలు వెల్లువలా చోటు చేసుకున్నాయని, ఇప్పుడు అవే తప్పులు పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జరగడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా పొరపాట్లు ఎందుకు జరుగుతున్నాయో ఎలెక్షన్ కమిషన్ సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ మరో ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నిజాయితీగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ విఫలమైందని ఆరోపించారు. డూప్లికేట్ ఓటరు కార్డుల విషయమై అనేకసార్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెలుగు లోకి తెచ్చారని, దీనికి ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఎప్పుడూ ఒకేలా సమాధానం చెబుతోందని ఆక్షేపించారు. కమిషన్ ఇచ్చిన సమాధానం ఎన్నికల నిర్వహణ నిబంధనలను ఉల్లంఘిస్తోందని ధ్వజమెత్తారు. తప్పుల ఓటరు జాబితాలన్నవి తీవ్ర ఆందోళనకరమైన సమస్య అని, ఎన్నికల నిర్వహణ నిబంధనల్లో రూల్ 20 ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ సరిగ్గా వ్యవహరించడం లేదని, అందువల్ల కమిషన్‌పై సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాజ్యసభలో సోమవారం జీరో అవర్‌లో ఓటర్ల జాబితాల్లోని తప్పులపై విపక్ష నాయకుడు , కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చర్చను లేవదీయడానికి ప్రయత్నించగా దానికి అనుమతి లభించలేదు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ ఈ సందర్భంగా చర్చకు అనుమతించక పోవడంపై వివరిస్తూ రూల్

267 కింద డజను నోటీసులు వచ్చాయని, ఈరోజు జరగాల్సిన చర్చను పక్కన పెట్టి అత్యవసర అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశాయని, కానీ అవన్నీ తిరస్కరించడమైందని పేర్కొన్నారు. దాంతో విపక్షాలు వాకౌట్ చేశాయి. ' ఓటర్ల జాబితాల నుంచి అకస్మాత్తుగా, అనవసరంగా ఓటర్లను తొలగించడం, డూప్లికేట్ ఓటరు కార్డులు, తదితర కీలకమైన అవకతవకలు మన ఎన్నికల వ్యవస్థ సమగ్రతను దెబ్బ తీస్తుంది. దీనిపై తక్షణం అప్రమత్తం కావడంతోపాటు పార్లమెంట్‌లో సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఖర్గే తన ఎక్స్ పోస్టులో డిమాండ్ చేశారు. స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికలకు ఈ భారీ ఎత్తున అక్రమాలు ప్రమాదకరంగా ఉంటున్నాయని హెచ్చరించారు. అందువల్ల పార్లమెంట్‌లో సమూలంగా చర్చ జరిగేలా చొరవ తీసుకోవడం మోడీ ప్రభుత్వానికి తప్పనిసరి అని సూచించారు. ప్రజాస్వామ్యం పైన, రాజ్యాంగం పైన ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని పరిరక్షించడం పార్లమెంట్ కర్తవ్యంగా ఆయన పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో డూప్లికేట్ ఓటరు కార్డులు ఉంటున్నాయని, ఇది ఓటరు గుర్తింపును, ఎన్నికల పక్రియను తీవ్రంగా అణగదొక్కడమేనని విమర్శించారు. మహారాష్ట్రలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల మధ్య కేవలం ఆరు నెలల్లోనే అకస్మాత్తుగా కొన్ని లక్షల ఓటర్లు జబాతాల్లో చేరడాన్ని ప్రస్తావించారు. ఈ అవకతవకలను తమ పార్టీ లేవదీసిందని పేర్కొన్నారు. ఓటింగ్‌కు వినియోగించేలా ఓటరు

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు



హైదరాబాద్/అమరావతి: రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. స్వీకరణకు చివరి తేదీ కావడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల పక్రియ పూర్తి అయ్యింది. తెలంగాణలోని 5, ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మంగళవారం నామినేషన్ల పరిశీలన జరుగనుంది.

నామినేషన్లను పరిశీలించాక, ఈ నెల 13న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీ. అయితే విపక్షం నుంచి పోటీ లేనందున ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్ పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఇందులో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎ÷–గగె మల్లేశం గత ఏడాదే కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా రియాజుల్ హసన్ మజ్లిస్ నేత కాగా, మిగిలిన ముగ్గురు బీఆర్ఎస్ నేతలు. అటు ఏపీలో జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో తెలంగాణలో ఐదు, ఏపీలో ఐదు స్థానాలకు ఇప్పటికే నోటిషన్ విడుదలైంది. ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో జనసేన తరపున నాగబాబు, టీడీపీ తరపున బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మ, బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు పేర్లను ఖరారు చేశారు. ఇప్పటికే నాగబాబు నామినేషన్ వేయగా.. మిగిలిన నలుగురు అభ్యర్థులు ఈరోజు అసెంబ్లీ కమిటీ హాలులో నామినేషన్ వేశారు. పొత్తులో భాగంగా ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిలో జనసేన, బీజేపీ అభ్యర్థులు బరిలో దిగారు. ఇక మిగిలిన మూడు స్థానాల్లో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల నడుమ సమతూకం పాటిస్తూ చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేశారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని బీసీలకు కేటాయించగా.. ఒక స్థానాన్ని ఎస్సీ మహిళకు ఇచ్చింది. తెలుగుదేశం తరపున ఎమ్మెల్సీలుగా కావలి గ్రీష్మ, బీదా రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అభ్యర్థులకు మద్దతుగా నారా లోకేష్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, విష్ణుకుమార్ రాజు, రఘురామకృష్ణంరాజు, పితాని సత్యనారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పల్లా శ్రీనివాస్, టీడీ జనార్దన్, కురుగొండ్ల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి తదితరులు వచ్చారు. అలాగే అసెంబ్లీ కమిటీ హాల్లో బీజేపీ అభ్యర్థి సోమివీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు.

తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు గాను మూడు స్థానాల్లో కాంగ్రెస్ తమ అభ్యర్థుల పేర్లను
ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఖరారయ్యాయి. పొత్తులో భాగంగా సీపీఐకి ఒక స్థానాన్ని కేటాయించింది. సీపీఐ తరఫున నెల్లికంటి సత్యాన్ని బరిలోకి దిగారు. వీరంతా నేడు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీపీఐ నేతలు హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ తన అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ కుమార్ పేరును ఖరారు చేయడంతో ఆయన నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు పాల్గొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. 13న ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా.. ఆ తర్వాత అధికారికంగా

# ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు

> అందుకే కేంద్రం సాయం కోరుతున్నాం
> మోడీ ఇచ్చిన హామీ మేరకు నిధులు అడుగుతన్నం
> 39సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీ వెళతాం
> అవసరమైతే ఢిల్లీలో ధర్నాకైనా వెనకాడం
> మూసీకి నిధులు తెలస్తే కిషన్‌రెడ్డికి సన్మానం
> మీడయా చిట్‌చట్‌లో సిఎం రేవంత్ వెల్లడి

**హైదరాబాద్:** ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని.. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకే నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం చెప్పారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు దిల్లీ పోతాం.. తప్పేంటని సీఎం ప్రశ్నించారు. సందర్భం వస్తే నిధుల విషయంలో దిల్లీలోనైనా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎల్పీలో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

'తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భయపెడతారనే ప్రభుత్వానికి బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించడంలేదని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మనోహర్ లాల్ ఖట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. ఆర్ఆర్ఆర్ ఇచ్చామని మోదీ అన్నారని, అదే ఇవ్వమంటున్నామని రేవంత్ అన్నారు. 'జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోంది..కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడనిధ్వజమెత్తారు. ప్రాజెక్టులు ముందుకెళ్లకుండా అడ్డుకుంటోంది బిజెపి ఎంపిలేనని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తానని రేవంత్ సవాల్ చేశారు. అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే కిషన్ రెడ్డి రాలేదని ఆరోపించారు. తెలంగాణకు కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకుని వచ్చానని, కులగణన ప్రభావం వల్లే అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇచ్చాయన్నారు. మెట్రో తెచ్చానన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినే నిధులు అడుగుతున్నాం. ఎన్‌హెచ్ భూసేకరణకు అడ్డుపడుతున్నది ఈటల రాజేందర్ కాదా? భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నప్పుడు మాతో కదా చర్చించాలి. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కిషన్ రెడ్డి ఎందుకు రాలేదు. కేసీఆర్ బాధపడుతారని కిషన్‌రెడ్డి రాలేదా? పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సమీక్ష పెడితే ఎందుకు రాలేదు? ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాజెక్టులు తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు. హైదరాబాద్ అభివృద్ధిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలని మేం భావిస్తున్నాం. రాష్ట్రానికి నిధులు రాకూడదని భారాస చూస్తోంది. రాష్ట్రాభివృద్ధి, కేంద్ర నిధులపై చర్చకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సిద్ధం కావాలి. చర్చకు నేను, భట్టి విక్రమార్క రావడానికి సిద్ధంగా ఉన్నాం. అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తాం అని అన్నారు. భారాస హయాంలో పదేళ్లలో ప్రాజెక్టులు కట్టిఉంటే.. ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు. మందకృష్ణ మాదిగ అంటే నాకు గౌరవం ఉంది. పోటీ పరీక్షల ఫలితాలకు.. రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదు. మందకృష్ణ భాజపా నేతలా మాట్లాడితే ఎలా? గతంలో ఎప్పుడో వచ్చిన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గకరణ అంశం వర్తించదు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో నాకు తెలియదు. కేటీఆర్, కిషన్‌రెడ్డి కలిసి తిరుగుతున్నారని నేను చెబుతున్నా' అని సీఎం పేర్కొన్నారు. అఖిల పక్ష సమావేశానికి పిలిస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌లో ఉండి కూడా రాలేదని.. కేసీఆర్ బాధపడుతారని కేంద్రమంత్రి సహకరించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయన్నారు. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయామని విమర్శించారు.'నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని. కేసీఆర్‌ను ఓడించింది నేను. కేసీఆర్‌ను గుండుసున్నా చేసింది నేను. కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేను. అడ్డగోలుగా మాట్లాడడంలో కేసీఆర్‌కు మించినవాళ్ళు
ఎవరున్నారు.కేటీఆర్ స్థాయి ఏంటి. కేసీఆర్‌కు బలుపు తప్ప ఏముంది. తండ్రీ కొడుకులకు బలుపు తప్పా ఏముంది.అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. వాళ్ళు మూసేసిన ధర్నా చౌక్ మేం తెరిచామన్నారు. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటామని.. సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. జీతభత్యాలు తీసుకొని పని చేయని వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. పార్టీ నిర్ణయాలు ప్రెసిడెంట్ తీసుకుంటారని.. అభ్యర్థుల ఎంపిక విషయంలో పూర్తి స్వేచ్ఛ పార్టీ అధ్యక్షుడికి ఉంటుందని తెలిపారు. పదేండ్లలో అప్పులు, తప్పులు తప్పా కేసీఆర్ ఏం చేయలేదన్నారు. అప్పుల విషయంలో కేసీఆర్ తప్పుడు లెక్కలు చూపెట్టారని దుయ్యబట్టారు.కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులు కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో బయట పెడుతామన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు దుర్మార్గులని మండిపడ్డారు. తెలంగాణలో శవాలు లేస్తున్నాయని తెలియగానే తీన్మార్ డాన్సులు చేస్తున్నారని.. పంటలు ఎండితే ప్రతిపక్షాలు సంతోష పడుతున్నాయని విమర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాధపడాలని.. ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా అని అన్నారు. రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఈ తలనొప్పులు ఉండకపోయేదన్నారు. ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నాలు పెట్టింది ఎవరన్నారు. కరువు వస్తే ఇంత పంట పండుతుందా అని అన్నారు.

# రూ.1.95 లక్షల కోట్ల పన్ను ఎగవేత

**న్యూఢిల్లీ**: ఈ ఆర్థిక సంవత్సరానికి గాను జనవరి నెల వరకు రూ.1.95 లక్షల కోట్ల పన్ను ఎగవేతలు గుర్తించామని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్ సభలో వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను జనవరి వరకు.. 25,397 పన్ను ఎగవేత కేసులు నమోదయ్యాయని తెలిపారు మంత్రి. గత ఐదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వ అధికారులు గుర్తించిన మొత్తం జీఎస్టీ ఎగవేత కేసుల సంఖ్య 86,711గా ఉందని.. వీటి మొత్తం విలువ రూ.6.79 లక్షల కోట్లకు పైగా ఉందని మంత్రి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి వరకు, నమోదైన ఎగవేత కేసుల సంఖ్య 25,397 కాగా.. మొత్తం విలువ రూ.1,94,938 కోట్లుగా ఉందని మంత్రి తెలిపారు. అదే సమయంలో, పన్ను ఎగవేత కేసులలో రూ.21,520 కోట్ల వాలంటరీ డిపాజిట్ అయ్యిందని తెలిపారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఐటీసీ మోసాల కేసులు 13,018 కాగా.. వీటి మొత్తం విలువ రూ.46,472 కోట్లుగా ఉందని తెలుస్తోంది. వీటిలో రూ.2,211 కోట్ల వాలంటరీ డిపాజిట్ జరిగిందని తెలిపారు మంత్రి పంకజ్ చౌదరి. జీఎస్టీ ఇన్వెస్టిగేషన్ వింగ్ డేటా ప్రకారం, 2023-24 ఆర్థిక సంవత్సరంలో, 20,582 ఎగవేత కేసులు నమోదు కాగా.. వీటి మొత్తం విలువ రూ.2.30 లక్షల కోట్లు అని తెలుస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఎగవేత విలువ రూ. 1.32 లక్షల కోట్లు కాగా.. 2021-22లో రూ. 73,238 కోట్లు, 2020-21లో రూ. 49,384 కోట్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జీఎస్టీ పన్ను ఎగవేతలు నివారించడానికి కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పంకజ్ చౌదరి అన్నారు.

జాతీయ దినపత్రిక Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
ఉదయం న్యూస్

## సంపాదకీయం

# విపక్షాల సమర్ధతకు విషమ పరీక్ష !

పార్లమెంట్ మలివిడత బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. దేశంలో ఉన్న సమస్యయల దృష్ట్యా ఈ సమావేశాలే కీలకం. ఈ సమావేశాల్లో ఏ అంశంపై చర్చించాలి..చర్చించకూడదు.. సభాసమయాన్ని సద్వినియోగం చేసుకోవడమెలా అన్నది కూడా విపక్ష కాంగ్రెస్ చతురతపై ఆధారపడి ఉంది. అలాగే విపక్షాలు కూడా సమర్థత ప్రదర్శించాల్సి ఉంది. కేవలం అల్లరి చేసి వాకట్లు చేయడమో. ప్రతిష్టంభనతో సభ వాయిదా వేయించడం వల్లనో సమస్యలు చర్చకు రావు. ఇది గమనించి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది. లేకుంటే అది విపక్ష పార్టీగా విఫలం అయినట్లే. ప్రధానంగా డిటిమిటేషన్ భయాలు, జనగణన,జీఎస్టీ, నిరుద్యోగం, ఔషధధరలు, పెరుగుతున్న నిత్యావసర ధరలు వంటి ప్రధాన సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ప్రధానంగా ఇప్పుడు డీలిమిటేషన్‌పై సర్వత్రా చర్చ నడుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు తగ్గుతాయని ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై బిజెపి లేదా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. తెలంగాణ బిజెపి నేతలు మాత్రం సీట్లు తగ్గవని అంటున్నారు. ఇంతకీ ఇప్పుడున్న సీట్లు తగ్గవా లేక, పెరిగే సీట్లు తగ్గవా అన్నది స్పష్టం చేయకుండా గోడవాటం పిల్లిలా వ్యవహరిస్తున్నారు. అమెరికా తరహాలోనే భారత్ కూడా ప్రజ్యాస్వామ్య వ్యవస్థ కలిగిన సమాఖ్య రాజ్యం. 1971లోని జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం కల్పించడం వల్ల ఊహించని ప్రమాదాలు ఎదురవుతాయనే వాస్తవాన్ని గుర్తించాము. అయితే ఒక పరిష్కారాన్ని కనుగొనడానికి బదులు దాన్ని 2026 దాకా వాయిదా వేశాము. చివరి జనాభా గణన 2011లో జరిగింది. తదుపరి జనాభా గణన 2021లో జరగవలసి ఉండగా కోవిడ్ విలయం వల్ల వాయిదా వేశారు. 2021 నుంచి ఏదో ఒక సాకుతో జనాభా గణన జరగనే లేదు. తాజాగా కులగణన అంటూ కాంగ్రెస్ రాజకీయాలు మొదలు పెట్టింది. దీంతో సమాజంలో చీలిక తప్ప మరోటి రాదు. ఇది ఓ రకంగా అచ్చం రాజకీయ లబ్దికోసం చేస్తున్న డిమాండ్ తప్ప మరోటి కాదు. ఈ క్రమంలో 2026లో జనాభా గణన అనంతరం విధిగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగవలసి ఉన్నది. ప్రతి రాష్ట్రానికి కేటాయించే సీట్ల సంఖ్యను కూడా అప్పుడే నిర్ణయిస్తారు. జనాభా పెరుగుదల అదుపులేకుండా జరిగినందుకు కొన్ని రాష్ట్రాలకు ప్రయోజనాలు కల్పిస్తారు. సంపూర్ణ ప్రజనన రేటు 2 శాతం, అంతకంటే తక్కువగా ఉండాలన్న నిర్దేశిత లక్ష్యాన్ని సాధించిన రాష్ట్రాలను సీట్ల కుదింపుతో శిక్షించనున్నారన్న ప్రచారం సాగుతోంది. ఇలా కేవలం జనాభా ప్తరాపిదకిగా కాకుండా మధ్యేమార్గం అవలంబించాల్సిన అసవరం ఇప్పుడు కనిపిస్తోంది. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని తమిళనాడు సిఎం స్టాలిన్ పోరుబాట పట్టారు. జనాభా నిష్పత్తి సూత్రానికి అనుగుణంగా ఆయా రాష్ట్రాల సీట్ల సంఖ్యను పునర్ నిర్ధారించడం ద్వారా దక్షిణ్యాది రాష్ట్రాలకు నషటం జరగడం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పుడు లోక్‌సభలో 129 స్థానాలున్నా వారి గళం పెద్దగా విన్పించడం లేదు. ఇప్పుడా సీట్ల సంఖ్య మరింతగా తగ్గితే దక్షిణాది ప్రతినిధుల మాటను కేంద్రం పట్టించుకోదు. సీట్ల సంఖ్య తగ్గించబోమనే హామీలో నిజాయితీ కొరవడింది. ఇదే సందర్భంలో జనాభా అత్యధికంగా ఉన్న యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల సీట్ల సంఖ్యను పెంచబోమని కేంద్రం స్పష్టంగా ప్రకటించడం లేదు. సీట్ల సంఖ్య పునర్ నిర్ధారణకు జనాభా నిష్పత్తి సూత్రాన్ని అనుసరించిన పక్షంలో దక్షిణాది రాష్ట్రాల బలం మరింతగా తగ్గిపోతుంది. పర్యవసానంగా పార్లమెంటులో దక్షిణాది వారి గళం వినిపించే వారి సంఖ్యా తగ్గుతుంది. ఈ రాష్ట్రాల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం పెరుగుతంది. కొన్ని రాష్ట్రాలకు సీట్ల సంఖ్యను కుదించాలన్నా, పెంచాలన్నా ఇప్పుడున్న సీట్ల సంఖ్యను అనివార్యంగా
పెంచాలి. రాష్ట్రాల సైజు బట్టి సీట్లను పెంచడం కూడా ఆలోచించాలి. లోక్‌సభకు ఎన్నికయ్యే ప్రతినిధుల సంఖ్యను విధిగా పెంచవలసి ఉంటుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన, 1977లో రాజ్యాంగానికి 42వ సవరణ జరిగింది. లోక్‌సభలో ప్రస్తుతం రాష్ట్రాల నుంచి ఎన్నికైన ప్రతినిధులు 530 మంది, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 13 మంది ఉన్నారు. అధికరణ 81లోని నిబంధన 2(ఎ) ప్రకారం ప్రతి రాష్ట్రం నుండి లోక్‌సభకు ఎంతమంది ఎన్నిక కావాలనే విషయం ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది. జనాభాకు, లోక్‌సభ సభ్యుల సంఖ్యకు గల నిష్పత్తి సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉంటే పేచీ ఉండదు. ఇకపోతే ప్రధానంగా మరో రాజ్యాంగ సవరణ కూడా చేయాల్సి ఉంది. ఇప్పుడున్న ఎంపిలు, ఎమ్మెల్యేలు వరుసగా వారే ఎన్నికవుతూ వస్తున్నారు.. కలు,ధనబలం ద్వారా ఒక్కరే ఆరేడు పర్యాయాలు సభ్యులుగా ఉంటున్నారు. ఇది పోవాల్సిన అవసరం ఉంది. 140 కోట్లు ఉన్న దేశంలో కొందరే నిరంతరంగా చట్టసభలను గబ్బిలాల్లో పట్టుకుని వెల్లాడుతున్నారు. ఇందులో అన్ని పార్టీల వారూ ఉన్నారు. ఇది పోతేనే దేశం బాగుపడదు. అలాగే ప్రజాస్వామ్యం బలపడదు. దీనిపై బిజెపి దృష్టి పెట్టాల్సి ఉంది. కనీసం రెండు టర్ములకు మించి ఎన్నిక కాకుండా రాజ్యాంగ సవరణ చేయాలి. మూడో దఫాలో అధికారం చేపట్టిన మోడీ అనేక ఆశలు కల్పించారు. ఇలాంటి సంస్కరణలు చేపడితే ప్రజలు ఆమోదిస్తారు. హర్షిస్తారు. రాజకీయ పార్టీల నేతలు జీవితాంతం చట్టసభల్లో తిష్టవేయకుండా చేస్తే..దేశ ప్రయోజనాలు కాపాడిన వారు అవుతారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు తమ సచ్ఛీలతను చాటుకోవాల్సి ఉంది. ముందుగా మోడీ ఇందుకు సిద్దం కావాలి.

# జర్నలిస్ట్ లను బెదిరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..!!...

**వైయస్సార్ కడప జిల్లాలో జర్నలిస్టులకు భద్రత కల్పించాలి...**

**నానాటికి జర్నలిస్టుల పైన దాడులు జరుగుతూనే ఉన్నాయి...**

**జర్నలిస్టులకు స్వేచ్ఛను కల్పించాలి...**

**జర్నలిస్టుల పైన దాడులు జరగకుండా రక్షణ కల్పించాలి...**

**జిల్లా ఎస్పీ ఈజీ. అశోక్ కుమార్ ను కలిసిన ఏపీ యు డబ్ల్యూ జె బృందం.....**

**రాష్ట్ర కార్యదర్శి పల్లెటి రామసుబ్బారెడ్డి,**

బద్వేలు ఉదయం ప్రతినిధి



వైయస్సార్ కడప జిల్లా లో జర్నలిస్ట్ భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి, ని బెదిరించిన వేంపల్లి మాజీ యం.పి.టి.సి , టిడిపి నాయకుడు జి.వి రమణ పైనా అతని అనుచరులపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ యూడబ్ల్యూజే ,ప్రతినిధి బృందం రాష్ట్ర కార్యదర్శి పల్లెటి రామసుబ్బారెడ్డి నాయకత్వం లో జిల్లా ఎస్పీ ఈ.జి.ఆశోక్ కుమార్ ను కలిసి వినతిపత్రం.అందజేశారు. .ఇడుపులపాయ త్రిబుల్ ఐటీ లో జరిగిన పరిణామాల పైన వార్తలు వ్రాయడం వల్ల మాజీ యం.పి.టి.సి కక్ష్య కట్టి వాట్సాప్ గ్రూప్ లో జరిగిన మెసెజ్ ని సాకుగా చూపి అలా బెదిరించడం తగదన్నారు. విలేకరి తప్పు చేస్తే పిర్యాదు చేయాలి. తప్పు చంపుతానని బెదిరించడం ప్రజాస్వామ్యం లో తగదని పల్లెటి రామసుబ్బారెడ్డి పెర్కొన్నారు.కూటమి ప్రభుత్వం తప్పు చేస్తే ప్రశ్నించమని స్వయంగా ముఖ్యమంత్రి చెబుతుంటే స్థానికంగా మాత్రం పరిస్థితులు వేరేగా ఉన్నాయని తెలిపారు. శ్రీనాథ్ రెడ్డి, ని బెదిరించడం ద్వారా మిగిలిన జర్నలిస్ట్ లు కూడా తమ పై వార్తలు వ్రాయ కుండా ఉంటారనే దృష్టితోనే ఇలా చేశారని తెలిపారు. దీని వెనుక రాజకీయ ప్రోద్బలం ఉందనే అనుమానాలు తమకు ఉన్నాయని తెలిపారు. విలేకరులను బెదిరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా యస్పీ ఆశోక్ కుమార్ తెలిపారు.పిర్యాదు ను స్వీకరించి తగుచర్యలకు సంబంధిత అధికారులకు రెఫర్ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు , ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి , జిల్లా నాయకులు ఆంజనేయులు , సుబ్బారెడ్డి , శివ తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికై అధిక నిధులు కేటాయించాలి

**కర్నూలు జిల్లాకు రాష్ట్ర బడ్జెట్లో అరకొర నిధులు కేటాయింపు పై నిరసన**

**జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి....... సిపిఐ డిమాండ్**

ఉదయం న్యూస్ : దేవనకొండ మార్చి 10




దేవనకొండ:- ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కర్నూలు జిల్లాకు కేటాయించిన అరకొర నిధుల కేటాయింపు వల్ల జిల్లా ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎమ్.నరసరావు ఆరోపించారు. సోమవారం సిపిఐ జిల్లా సమితి పిలుపులో భాగంగా దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ మండల నాయకులు బి.యెస్.అబ్బాస్ అధ్యక్షతన నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తయిందన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో 2025..26 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టుకు, గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తిచేసి కరువు, వలసలు నివారిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం బడ్జెట్లో నిధులు కేటాయింపులు చేస్తారని జిల్లా ప్రజలు ఆశించారని పేర్కొన్నారు.సాగునీటి ప్రాజెక్టులకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా నిధులు కేటాయించకుండా ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని అన్నారు.జిల్లాలో పశ్చిమ ప్రాంతం పూర్తిగా కరువు కాటకాలకు నిలయంగా మారి సాగునీరు,త్రాగునీరు దొరకక ప్రజలు అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల్లో సోషల్ ఎకనామిక్ సర్వే తెలిపిన నివేదికలో రాష్ట్రంలోనే అత్యధికంగా పేదరికం ఉన్న జిల్లాగా కర్నూలు జిల్లా నమోదు కావడం చాలా ప్రమాదకరంగా ఉందన్నారు.ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో కర్నూలు జిల్లా అభివృద్ధికి,సాగునీటి ప్రాజెక్టులు వేదవతి,ఆర్డిఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్, ఎల్ ఎల్ సి, హెచ్ ఎల్ సి కాలువలకు , జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నూతన పరిశ్రమల ఏర్పాటుకు అధిక నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరంఉందన్నారు. పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తే లక్షలాది ఎకరాలకు సాగునీరు ప్రజలకు త్రాగు నీరు లభిస్తుందన్నారు. బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు జిల్లా సమగ్ర అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ, ఎల్.ఎల్.సి కి కేవలం 30 కోట్లు విదిల్చి చేతులు దులుపుకోవడం చాలా అన్యాయమన్నారు. కే.సీ. కెనాల్ ఆయకట్టు భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు, కర్నూలు నగరానికి త్రాగునీరు అందించాల్సిన గుండ్రేవుల రిజర్వాయర్ కు బడ్జెట్లో గుండు సున్న చుట్టారని తెలిపారు.దీని కారణంగా రాబోయే కాలంలో జిల్లా మరింత వెనుకబాటుకు
గురవుతుందన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో సవరణలు చేసి జిల్లా
అభివృద్ధికి, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి, నూతన పరిశ్రమలు ఏర్పాటుకు నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కృష్ణ, మండల నాయకులు వీరాంజనేయులు, మహబూబ్ బాషా, కోదండ, శంకర్, రహమతుల్లా, శేఖర్, విజయ్, రామాంజనేయులు, దస్తగిరి, భాస్కర్, వీరేష్, కోదండ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్ శనిగరం విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్ సైబర్ నేరాల గురించి

**అవగాహన కల్పించిన కోహెడ ఎస్ఐ అభిలాష్ హుస్నాబాద్ షీటీమ్ బృందం**

కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఈ సందర్భంగా ఎస్ఐ అభిలాష్ మాట్లాడుతూ అందరు కలిసిమెలిసి ఉండాలని ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ ఒక లక్ష్యం, గోల్ ఏర్పాటు చేసుకుని దాని కనుగుణంగా కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బాల్య వివాహాలు, మానవ అక్రమా రవాణా గురించి సమాచారం ఉంటె మాకు తెలియ జేయాలని సూచించారు. సెల్ ఫోన్స్ అవసరం మేరకు ఉపయోగించాలని, ఎవరు కూడా సైబర్ నేరాలకు గురికావద్దు అని, తెలియని వ్యక్తులు నుండీ వచ్చే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులము అంటు ఎవరైన ఫోన్ చేసి అకౌంట్ వివరాలూ అడిగితే చెప్పవద్దు
విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేయాలని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీమ్ అండగా ఉంటుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని ఈ వయసులో ప్రేమ పెళ్లి అంటూ చెప్పే వారి
మాటలు నమ్మవద్దని సూచించారు. తల్లిదండ్రుల
కష్టాన్ని గుర్తెరిగి చదువుకోవాలని మనిషి జీవితాన్ని
మార్చేది చదువు ఒక్కటేనని చదువు ఉంటే ఎక్కడైనా బతుకుచ్చని తెలిపారు. ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ సరళ,
అధ్యాపకులు హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పెరమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పు సోమవారం నల్గొండ కోర్టు వెల్లడించింది ఏ 2, ముద్దాయి సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయ స్థానం సంచలన తీర్పు ఇచ్చింది.
ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు ఇస్తూ మిగిలిన నిందితులకు జీవిత ఖైదు ఖరారు చేసింది. తన కుమార్తెను కులాంతర వివాహం చేసుకున్నాడనే నెపంతో మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారుతీరావు అనే వ్యక్తి 2018 సెప్టెంబర్ 14న సుపారీ గ్యాంగ్‌తో యువకుడు ప్రణయ్‌ను హత్య చేయించాడు.
కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసులు విచారణ పూర్తి చేసి, 8 మందిని నిందితులుగా పేర్కొంటూ న్యాయస్థానం లో 2019లో ఛార్జిషీట్? దాఖలు చేశారు. 6 ఏళ్లకు పైగా కోర్టులో విచారణ సాగగా, ఇటీవలే వాదనలు ముగిశాయి.
ప్రణయ్ హత్య కేసులో ఏ1గా ఉన్న నిందితుడు మారుతీరావు 2020లో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ కేసులో ఏ2 సుభాష్ కుమార్ శర్మ, ఏ3 అస్గర్‌అలీ, ఏ4 బారీ, ఏ5 కరీం, ఏ6 శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాంలు మిగిలిన నిందితులుగా ఉన్నారు.
వీరిలో సుభాష్ శర్మకు బెయిల్ రాకపోవడంతో జైల్లోనే ఉండగా, అస్గర్ అలీ వేరే కేసులో జైలులో ఉన్నాడు. మిగిలిన వారందరూ బెయిల్ మీద బయటకు వచ్చారు. అనారోగ్య సమస్యలు ఉన్నాయని, తమపై ఆధారపడిన తల్లిదండ్రులు, పిల్లల కోసం శిక్ష తగ్గించాలని నిందితులు న్యాయ స్థానాన్ని వేడుకున్నారు.
తనకు ఈ కేసుతో సంబంధం లేదని అమృత బాబాయ్ శ్రవణ్ కుమార్ అన్నారు. ముగ్గురు పెళ్లికాని పిల్లలు ఉన్నందున దయచూపాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు.




# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ ను ఎన్నుకున్నారు

ఉదయం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు

పట్టణంలోని శిల్పా ఎస్టేట్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడిగా ఎమ్మిగనూరు మండలం, పరామందొడ్డి గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మీ నారాయణ యాదవ్ గారు నియమితులయ్యారు.ఈ సందర్భంగా, ఈ నియామకాన్ని అందించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారికి, బుట్టా శివనీలకంఠ గారికి మరియు ఎమ్మిగనూరు మండల కన్వీనర్ బి.ఆర్. బసిరెడ్డి గారికి గొల్ల లక్ష్మీ నారాయణ యాదవ్ గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, దివ్యాంగ సోదరుల హక్కుల కోసం అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ శ్రేణుల సహకారంతో కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వారికి చేరువ చేయడానికి నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. పార్టీ బలోపేతానికి, దివ్యాంగుల అభివృద్ధి కోసం పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బసిరెడ్డి గారు, అడ్వొకేట్ ఇర్షాద్ గారు, గొల్ల రంగన్న గారు, గొల్ల నాగప్ప గారు, వడ్డే కుమార్ గారు, యాకోబు గారు, వెంకటేష్ గారు, దస్తగిరి గారు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్



# వైసిపి యువత పోరు పోస్టర్ల విడుదల

బద్వేలు ఉదయం ప్రతినిధి




బద్వేలు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువత పోరు పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ సోమవారం ఆవిష్కరించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూలి

ఫీజు రీయింబర్స్మెంట్: – పేద పిల్లలపై కక్ష సాధింపు చర్యలకు దిగిన చంద్రబాబు ప్రభుత్వం – 5 త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ పెట్టి రాక్షసత్వం – ఫీజులు కట్టకపోవడంతో కాలేజీల నుంచి విద్యార్థులను వెళ్లగొడుతున్న యాజమాన్యాలు – దిక్కు తోచని స్థితిలో చదువులు మధ్యలో ఆగిపోతున్నా సర్కారు చోద్యం – కాలేజీలకు వెళ్లాల్సిన విద్యార్థులకు పొలాల బాట పట్టి కూలి పనులు చేసుకుంటున్న దుస్థితి – పేద పిల్లలకు పెద్ద చదువులు సాకారం చేస్తూ ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని తీసుకొచ్చిన వైయస్సార్ – నిరుపేద ఇళ్ల నుంచి డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు తయారు కావాలన్న సమున్నత లక్ష్యంతో నాడు ఫీజుకు శ్రీకారం – చంద్రబాబు సర్కార్ 2014-19 మధ్యలో ఈ పథకానికి తిలోదకాలు – ఉద్దేశపూర్వకంగా బకాయిలు పెట్టి, కాలేజీ యాజమాన్యాలను, విద్యార్థులను ఇబ్బందులపాలు చేసిన చంద్రబాబు – వైయస్సార్ బాటలో మరో రెండడుగులు ముందుకేసి 93 శాతం మంది పిల్లలకు మేలు చేసిన వైయస్ జగన్ – మన పిల్లల తలరాతలు మార్చాలంటే అది ఒక్క చదువుతోనే సాధ్యమని నమ్మిన జగన్ ప్రభుత్వం – ఆ దిశగా పరిపాలనలోనూ విప్లవాత్మక నిర్ణయాలు – పేదలకు న్యాయం చేయాలన్న చిత్తశుద్ధి. సంకల్పంతో పాలనలోనూ సంస్కరణలు – పేదలు చదువుకోరాదన్న ఉద్దేశంతో ఫీజు రీయింబర్స్ మెంట్ పై చంద్రబాబు కుట్రలుఅందుకే వారి చదువులకు అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తూ ఇబ్బందులు – ఎక్కడ పేదలు చదువుకుంటే వీరు గల్లంతవుతారోనని పన్నాగం – విద్యారంగాన్ని, చదువులను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్న చంద్రబాబు సర్కార్ – విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం – ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను చెల్లించకుండా కక్ష సాధింపు – చదువు మధ్యలో మానుకోవాల్సిన దుస్థితి తెచ్చిన చంద్రబాబు – విద్యకు టాప్ ప్రయారిటీ ఇచ్చినది వైయస్సార్ సీపీ హయాంలో మాత్రమే – గత విద్యాసంవత్సరం డిసెంబర్ త్రైమాసికం వరకూ రూ.12,609 కోట్లు ఒక్క విద్యాదీవెనకే ఖర్చు – వైయస్ జగన్ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం – విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకే రూ.18వేల కోట్లు వరకూ ఖర్చు – నేడు అమ్మ ఒడి, ఇంగ్లీషు మీడియం, 3వ తరగతి నుంచే టోఫెల్, 3వ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్ రద్దు – సీబీఎస్ఈ, సీబీఎస్ఈ నుంచి ఐబీ దాకా ప్రయాణం, 8వ తరగతి పిల్లలకు ట్యాబులు, బైజూస్ కంటెంట్ లేవు – నాడు-నేడు పనులు అటకెక్కాయి. ఇలా అన్నింటినీ రద్దు చేశారు – విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు మళ్లీ కష్టాలు తెచ్చిన కూటమి పాలన – వసతి దీవెన, విద్యాదీవెన నిలిపేసి డిగ్రీ, ఇంజనీరింగ్, డాక్టర్ చదువుల కలలను నీరుగార్చిన చంద్రబాబు ప్రభుత్వం నిరుద్యోగ భృతి : – యువతకు ఇచ్చిన హామీలను కూడా పట్టించుకోని చంద్రబాబు సర్కార్ – 20 లక్షల ఉద్యోగాలు లేదా ప్రతి నెలా ప్రతి నిరుద్యోగికీ రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల్లో హామీ – ఈ హామీని అమలు చేయాలంటే ఏడాదికి రూ.7,200 కోట్లు ఖర్చు చేయాలి. – కానీ గత బడ్జెట్లో కేటాయింపులు లేవు. – ఈ ఏడాది కూడా ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం అత్యంత శోచనీయం. – ఈ రకంగా ఈ రెండేళ్లలోనే ప్రతి నిరుద్యోగికీ రూ.72 వేలు బాకీ పడిన ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రయివేటుపరం: – ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి వైయస్సార్ సీపీ హయాంలో 17 కొత్త మెడికల్ కళాశాలలు – ఇందులో 5 కళాశాలల్లో తరగతులు ప్రారంభం – మిగిలిన వాటిలో తరగతులు ప్రారంభించాల్సి ఉంది. – కానీ వాటిని ప్రైవేటీకరించడానికి యత్నిస్తున్న కూటమి సర్కార్ – ఇచ్చిన మెడికల్ సీట్లను కూడా వద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయడం దుర్మార్గం – 2019లో వైయస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.8 వేల కోట్లకు పైగా నిధులతో ఒకేసారి 17 వైద్య కళాశాలలు నిర్మాణానికి శ్రీకారం – విజయనగరం, ఏలూరు, రాజమహేంద్రవరం, మచిలీపట్నం, నంద్యాల వైద్య కళాశాలలు 2023లో ప్రారంభం – అదనంగా 750 ఎంబీబీఎస్ సీట్లలో ప్రవేశాలు కల్పించిన వైయస్సార్ సీపీ ప్రభుత్వం – 2019 వరకు రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో కేవలం 11 వైద్య కళాశాలలు – వందేళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని చేపట్టిన వైయస్ జగన్ – దేశవ్యాప్తంగా వచ్చే ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు పెంచుతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటన – 2025-26 సంవత్సరంలో కొత్తగా 10 వేల మెడికల్ సీట్లు దేశవ్యాప్తంగా కొత్తగా అందుబాటులోకి – ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ముందుచూపుతో వ్యవహరించిన గత వైయస్సార్సీపీ ప్రభుత్వం – 17 మెడికల్ కాలేజీల ద్వారా 2550 మెడికల్ సీట్లు రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు వచ్చేలా వైయస్ జగన్ గొప్ప నిర్ణయం – ఒక్కో కాలేజీలో 150 సీట్లలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు2024-25 విద్యా సంవత్సరంలో 150 చొప్పున ఎంబీబీఎస్ సీట్లతో పాడేరు, మార్కాపురం, ఆదోని, మదనపల్లె, పులివెందుల కళాశాలలు ప్రారంభించడానికి గత ఏడాది నుంచే చర్యలు – ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా ఫ్యాకల్టీ,

అక్కడి సెకండరీ హెల్త్ ఆస్పత్రులను బోధనాస్పత్రులుగా అభివృద్ధి. వేగంగా వైద్య కళాశాలలను నిర్మాణం – దీంతో తొలి ఏడాది ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభించడానికి వీలుగా కళాశాలల్లో 80 శాతం మేర సివిల్ పనులు పూర్తి. – మిగతా 12 కాలేజీలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం – కొత్త కాలేజీలను, వాటి ద్వారా పేద విద్యార్థులకు వచ్చే సీట్లను అడ్డుకుంటున్న కూటమి ప్రభుత్వం – వెంటనే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి – ప్రభుత్వ ఆధీనంలోనే కాలేజీలను నడపాలి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందర్ రాంరెడ్డి, మండల కన్వీనర్లు ప్రభాకర్ రెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, రాష్ట్ర జిల్లా అనుబంధి బాగా నాయకులు యద్దారెడ్డి, రామ సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, నాగేశ్వరరావు, హరికృష్ణ రెడ్డి,చాపాటి సాయి నారాయణరెడ్డి, పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, శ్రీరాములు, మౌలాలి, హుస్సేన్, నారాయణ, నాగ సుబ్బారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, కేశవరెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.

కర్నూల్ .ఉదయం ప్రతినిధి



కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 122 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) హైదరాబాదులో బిందు కన్సల్టెన్సీ పేరుతో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రూ. 60 వేలు తీసుకొని అశ్విని, సాయిక్రిష్ణ, హిమ బిందు కలిసి మోసం చేశారని కర్నూలు, లక్ష్మీ పురం కు చెందిన రమేష్ కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. 2) డబ్బులు తీసుకొని ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయడం లేదని కర్నూలు, చిదంబరావు స్ట్రీట్ కు చెందిన హుస్సేన్ సాబ్ ఫిర్యాదు చేశారు. 3) కూమార్తె ఆస్తి కోసం వేధిస్తున్నదని న్యాయం చేయాలని కర్నూలు, ఫరీదా బేగం ఫిర్యాదు చేశారు. 4) తుంగభద్ర ఇండస్ట్రీ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌస్ లిమిటెడ్ కర్నూలు, కల్లూరు పరిధిలో కొందరు వ్యక్తులు ఒక ఇంటికి తప్పుడు ధృవపత్రాలు సృష్టించి , రిజిస్ట్రేషన్ చేశారని కర్నూలు, స్టాంటన్ పురం కు చెందిన సుజాత ఫిర్యాదు చేశారు. 5) నా పొలంలోకి రస్తా పోయే విధంగా చేసి నా పంటను కాపాడుకునే విధంగా న్యాయం చేయాలని దేవనకొండ మండలం, తెర్నెకల్లు గ్రామానికి చెందిన రంగస్వామి ఫిర్యాదు చేశారు. 6) అర్ధ రాత్రి దాటిన తర్వాత మా ట్రక్కు వాహనాల నుండి గుర్తు తెలియని వ్యక్తులు డిజీల్ దొంగలిస్తున్నారని న్యాయం చేయాలని కర్నూలు , కోత్తపేటకు చెందిన మునవర్ భాషా ఫిర్యాదు చేశారు. 7) మా నాన్న కు ఇద్దరు కుమారులం . మా నాన్న తెలుగు గంగ ప్రాజెక్టు లో పని చేస్తూ చనిపోయాడు. తర్వాత మా నాన్న సంతకంను మా అన్న ఫోర్జరీ చేసి నాకు తెలియకుండా మా నాన్న ఉద్యోగం పొందాడని న్యాయం చేయాలని కర్నూలు కు చెందిన దేవనాయక్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం, కర్నూలు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 50 వినతులు.

కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 50 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 10 మంది తమ సమస్యలు తెలుపగా, 40 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, కార్పొరేటర్ కుడితి సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ వార్డుల, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చేపల మార్కెట్ వద్ద వ్యర్థాలు కాలువల్లో వేయడం వలన దుర్గంధం వస్తోంది పరిష్కరించాలని, ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభించాలని కార్పొరేటర్ ఎస్.కే.బాబు కోరారు, తొండమాన్ చక్రవర్తి మార్గంలో కాలువలు లేనందున మురుగు నీరు ఇండ్లలోనికి వస్తున్నాయి పరిష్కరించాలని, పశుపర్తి సూపర్ మార్కెట్ వద్ద బోరు మరమ్మత్తులు చేయాలని, యుడిఎస్ సమస్య పరిష్కరించాలని, నగరపాలక సంస్థ ఔట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న నా భర్త మృతించాడని, తనకు జీవనోపాధి కల్పించాలని, టీడీఆర్ బాండ్లు ఇప్పించాలని, ఇంటి పైన వాలిన చెట్టును తొలగించాలని, నీటి కొళాయి పన్ను ఎక్కువ వస్తోంది సరిచేయాలని, సంజీవయ్య నగర్లో రాకపోకల కోసం ఉన్న దారి ఆక్రమించారు శరచేయాలని, అన్నమయ్య నగర్, గోవింద నగర్ వద్ద ఆలయ నిర్మాణం పేరుతో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు అడ్డుకోవాలని కోరారని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

# నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం జిల్లా ఎస్పీ

రావుల గిరిధర్ ఐపీఎస్ శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గ్రామాలలో పోలీసు, ప్రజల భాగస్వామ్యంతో సిసి కెమెరాల ఏర్పాటు సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట

మండలంలోని అన్ని గ్రామాలలో సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి

ఉదయం న్యూస్ వనపర్తి





శ్రీరంగాపూర్ : నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా నిలుస్తాయని వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్లి అన్నారు.సోమవారం రోజు వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో మరియు గ్రామాలలో దాతలు, ప్రజల భాగస్వామ్యంతో పోలీసుశాఖ ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు, కంట్రోల్ పాయింట్లను శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ రావుల గిరిజన ఐపిఎస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సిసి కెమెరాలు అందుబాటులోకి వస్తున్నాయని, వీటిని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో సిసి కెమెరాలు కీలకంగా మారుతున్నాయని చెప్పారు. అనేక కేసులును ఛేదించడంలో, దొంగతనాలు జరిగినప్పుడు సిసి కెమెరాల ద్వారా నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే గ్రామీణ ప్రాంతాలలో నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పించేలా చేయడంలో సిసి కెమెరాలు ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. అంతే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరిగే సందర్భంలో చాలా కేసులలో గుద్ది పారిపోయే వాహనాలను గుర్తించే అవకాశం సైతం సిసి కెమెరాలతో కలుగుతుందన్నారు.

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు పోలీసుశాఖ తీసుకుంటున్న చర్యలను సహకరిస్తూ ప్రతి గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేలా చూడాలని ఆయన కోరారు.

శ్రీరంగాపూర్ ఎస్సై. రామకృష్ణ.చొరవ, ప్రత్యేక కృషితో పాటు గ్రామస్తులకు సిసి కెమెరాల ఏర్పాటు పట్ల.అవగాహన కల్పించి చైతన్యం చేయడం ద్వారా ప్రజలు ముందుకు రావడం అభినందనీయమని ఎస్పీ చెప్పారు.అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించి ఆర్థిక సహాయం చేసిన దాతలను జిల్లా ఎస్పీ గారు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట సిఐ,రాంబాబు, శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ, స్నేహ ఫౌండేషన్, రామేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, రైస్ మిల్ ఓనర్స్ వెంకటేశ్వర్ రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి ప్రభాకర్ నారాయణ వివిధ పార్టీల నాయకులు శ్రీహరి రాజు, మహిరుద్దీన్, మాజీ ఎంపీటీసీ ఎల్లస్వామి, రామేశ్వర్ రెడ్డి, రాముడు, గంగాధర్, రాధాకృష్ణ, గ్రామ ప్రజలు, యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక"

ఉదయం న్యూస్ రుద్ర వరం



రుద్రవరం మండలానికి సంబంధించిన వైఎస్ఆర్సీపీ గ్రామ సర్పంచ్ లు అందరూ వారి గ్రామాలలో చేసిన పనులకు గాను బిల్లులు పెట్టమంటే సంబంధిత గ్రామ సెక్రెటరీలు కమిషన్ అడగడం జరుగుతున్నది లేకపోతే బిల్లులు పెట్టడం జరగదు అంటున్నారు. ఈ విషయంపై గ్రామ సర్పంచులు అందరూ రుద్రవరం మండల EORD గారిని కలవగా వారు కూడా ఎటువంటి చర్య తీసుకోలేదు. రుద్రవరం మండలం గ్రామ సర్పంచులు అందరితో కలిసి మన మాజీ శాసన సభ్యులు శ్రీ గంగుల బిజేంద్రారెడ్డి గారు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

# పిజిఆర్ఎస్ దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించండి

## పిజిఆర్ఎస్ కు 220 దరఖాస్తులు

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల, మార్చి 10:-




ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి నిర్ణీత కాల పరిమితిలోపు పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న పిజిఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్వీకరించిన ఫిర్యాదులన్నింటినీ డాక్యుమెంట్లతో సహా పిజిఆర్ఆర్ఎస్ పోర్టల్ కు అప్లోడ్ చేయాలన్నారు. సీఎం కార్యాలయం నుండి వచ్చిన అనాలసిస్ రిపోర్టును క్షుణ్ణంగా అధ్యయనం చేసి గ్యాప్ ను సరి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యను సరైన రీతిలో పరిష్కరించకుండా ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో ముగించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించిన ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా ఎండార్స్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.1) నంద్యాల పట్టణం శ్రీనివాస సెంటర్ లో ఉన్న న్యూ మెట్రో షూ మార్ట్ లో %వీ=ా% ధరల కంటే షూస్ ను అధిక ధరలకు వినియోగదారులకు విక్రయించడమే కాకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని సంబంధిత దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని పట్టణ నివాసి మధుశేఖర్ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించారు.

2) డోన్ మండలం ఉడుములపాడు గ్రామ వాస్తవ్యుడు లక్ష్మయ్య తనకు గ్రామ పొలిమేర లో సర్వే నంబర్ 176/2 లో 1.50 సెంట్ల పొలం ఉన్నదని.... మా పూర్వీకుల నుండి సాగు చేసుకుంటున్నామని ప్రస్తుతం సంబంధిత పొలంను మిగులు భూమిగా ఆన్లైన్లో చూపిస్తోందని తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

డిపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

# కొలిమిగుండ్లలో విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ...

కొలిమిగుండ్ల, మార్చి 10, (ఉదయం న్యూస్):



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా పాఠశాల యందు ఎంఈఓ అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపకుడైన మందా విజయ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి, కాంతారావు మద్దిలేటి కలిసి విద్యార్థులకు ఫ్యాడ్స్ మరియు పెన్నులను సోమవారం నాడు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందజేస్తామని మందా విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ గారి దస్తగిరి, భాష, మందా వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, లింగాల దస్తగిరి, చిరంజీవి పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల దర్శనార్థం

ఉదయం న్యూస్ అహోబిలం




ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల దర్శనార్థం వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ సంస్థాన్ ఏర్పాటు చేసినట్లు ఆళ్లగడ్డ డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆళ్లగడ్డ డిపో నుండి ఈనెల 13 నుండి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. మొత్తం 33 బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించకుండా ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# కులగణన సర్వేలో పాల్గొనని వారికి సూపర్ ఛాన్స్..

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేకు సంబంధించిన రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. దీనిపై రకరకాల చర్చలు తెరపైకి వస్తున్నాయి.. ఈ క్రమంలో.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. కులగణనలో చాలా మంది పాల్గొనలేదని.. వారి వివరాలు రిపోర్టులో లేవని పలువురు ఆరోపిస్తుండటంతో.. వాళ్లకు మరో ఛాన్స్ ఇస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ముందుకొచ్చి వివరాలు ఇస్తే.. తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

తెలంగాణ ప్రస్తుతం కులగణన సర్వే రిపోర్టుపై సర్వత్రా చర్చనడుస్తోంది. అయితే.. ఈ కులగణన సర్వేలో చాలా మంది పాల్గొనలేదని.. వారికి సంబంధించిన డేటా రిపోర్టులో లేదన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని వారిలో ఆసక్తి ఉన్నవారు ఇప్పుడైనా సరే.. ముందుకొచ్చి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గం చూపించేందుకు ఈ కులగణన సర్వే సమాచారం ఉపయోగపడు తుందని భట్టి పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కులగణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘ కసరత్తు చేసినట్లు భట్టి వివరించారు. కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని చెప్పారు. దేశంలోనే తొలిసారి కులగణన సర్వేను పూర్తిచేసింది తెలంగాణ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్న కులగణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందని భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ఈ సర్వే



రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్స్రే లాంటిదని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. సామాజిక, ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల అమలుకు సర్వే సమాచారాన్ని వినియోగించనున్నట్టు పేర్కొన్నారు.

కులగణన జరగొద్దని కొంతమంది చేసిన తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టిన ప్రజలకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. సర్వే సక్సెస్ అయ్యేందుకు సహకరించిన ప్రజలకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు భట్టి ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడినవర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. త్వరలోనే మీడియా సమావేశం నిర్వహించి సర్వే జరిగిన తీరును ప్రజల ముందు ఉంచుతామని తెలిపారు.

# భార్యతో గొడవపడి ఎస్సై సూసైడ్

మలుగు జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఓ ఏఆర్ ఎస్సై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్యతో గొడవపడి ఆమెను ఇంటి నుంచి పంపేసిన ఎస్సై ఆ తర్వాత గదిలోకి వెళ్లి ఉరేసుకున్నాడు. ఈ ఘటనలో అతడి కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. కుటుంబ కలహాలే ఆత్మహత్యకు కారణంగా పోలీసులు కేసు నమోదు చేశారు.

తెలంగాణ పోలీస్ శాఖలో వరుస విషాదాలు కలవరపాటుకు గురిచేస్తున్నాయి. రెండ్రోజుల క్రితం ఓ ఎస్సై రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. మరో ఎస్సై గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయాడు. తాజాగా.. ఓ ఏఆర్ ఎస్సై ఉరేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. భార్యతో గొడవపడి సూసైడ్ చేసుకున్నాడు. ఈ ఘటన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పస్రా గ్రామానికి చెందిన నర్సయ్య అనే వ్యక్తి ఆర్ఎస్‌గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారంలో విధులు నిర్వహిస్తున్నాడు. నర్సయ్య భార్య సునీత ములుగు జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో టీచర్‌గా ఉద్యోగం చేస్తున్నారు.

ఇటీవల విధులకు సెలవు పెట్టిన నర్సయ్య.. బుధవారం భార్య, పిల్లల వద్దకు వచ్చాడు. అయితే నిన్న సాయంత్రం భార్యతో గొడవపడి ఆమెను ఇంటి నుంచి గెంటేశాడు. దీంతో పిల్లలతో కలిసి సునీత హనుమకొండలోని బంధువుల ఇంటికి వెళ్లింది. ఆ తర్వాత రాత్రి నుంచి సునీత ఎన్నిసార్లు ఫోన్ చేసినా.. నర్సయ్య కాల్ లిఫ్ట్ చేయలేదు. దీంతో గొడవ విషయం బంధువులకు చెప్పింది. ఉదయాన్నే వారిని తీసుకొని ఇంటికి వెళ్లి తలుపు తట్టింది. ఎన్నిసార్లు తలుపు తట్టినా తీయకపోవటంతో స్థానికుల సహకారంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. వారు వచ్చి తలుపులు పగులగొట్టి చూడగా.. ఫ్యానుకు ఉరేసుకొని కనిపించాడు. దీంతో సునీక కన్నీరు మున్నీరుగా విలపించింది. ఘటనపై కేసు నమోదు చేసకున్న పోలీసులు విచారణ చేపట్టారు. కుటుంబ కళహాలతోనే సూసైడ్ చేసుకున్నట్లు కేసు ఫైల్ చేశారు. కాగా, భార్యాభర్తల మధ్య మనస్పర్థలు, ఆపై ఆత్మహత్యలు పెరిగిపోతున్న ఘటనలు ఇటీవల కాలంలో పెరిగిపోయాయి. ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో మంచి స్థానంలో ఉన్నవారు కూడా చిన్న చిన్న విషయాలకే గొడవ పడుతున్నారు. క్షణికావేశంతో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆధిపత్య ధోరణితో పంతాలకు పోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదని వ్యక్తిత్వ వికాస నిపుణులు అంటున్నారు. వివాహ బంధాన్ని నిలబెట్టుకోవాలంటే ఒకరినొకరు అర్థం చేసుకుని మెలగాలని సూచిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ సమావేశానికి ఆ ఎమ్మెల్యేలు డుమ్మా..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగుతున్న సీఎల్పీ సమావేశం కొనసాగుతోంది. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో సమావేశం జరుగుతుండగా.. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యచరణపై చర్చిస్తున్నారు. సమావేశానికి 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ రెండు కూడా చారిత్రాత్మక నిర్ణయాలని.. వాటని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్ ఆదేశించారు. అంరెండు భారీ బహిరంగ సభలు పెట్టాలని నిర్ణయించారు. ఉత్తర తెలంగాణలో బీసీ కులగణన సభ, ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎస్సీ వర్గీకరణ సభలకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సభలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నారు.




కాగా, ఈ సమావేశానికి పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. సీఎల్పీ సమావేశానికి రావాలని ఆహ్వానం పంపినా.. వారు వెళ్లలేదు. చివరి నిమిషంలో సీఎల్పీ మీటింగ్‌కు గైర్హాజరయ్యారు. ఫిరాయింపుల కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉంది. రెండ్రోజుల క్రితం అసెంబ్లీ కార్యదర్శి వారికి నోటీసులు కూడా జారి చేశారు. ఈ నేపథ్యంలో సీఎల్పీ సమావేశానికి హాజరైతే చిక్కులు ఎదుర్కోవాల్సి వస్తుందని చివరి నిమిషంలో గైర్హాజరైనట్లు తెలుస్తోంది. ఈ మీటింగ్‌కు అటెండ్ అయితే బీఆర్ఎస్ పార్టీకి ఛాన్స్ ఇచ్చినట్లు అవుతుందని.. ఫిరాయింపులకు పాల్పిడనట్లు సుప్రీం కోర్టుకు సంకేతాలు వెళ్తాయనే కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

సీఎల్పీ సమావేశానికి ముందు మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్.. బీసీ కులగణన శాస్త్రీయ పద్ధతిలో జరిగిందన్నారు. ఐఏఎస్‌ల అధికారుల ఆధ్వర్యంలో దాదాపు లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులను గ్రామాల్లో ఇంటి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించినట్లు వెల్లడించారు. కొంత మంది బలహీన వర్గాల మేధావులు, సంఘాల వారు ఏదో తప్పు జరిగినట్లుగా అనవసర కామెంట్లు చేస్తున్నారని మండిపడ్డారు. బలహీన వర్గాలకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుల గణన లెక్కల విషయంలో ఎవరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి రావడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

# తెల్లారక ముందే టెన్త్ విద్యార్థి ఇంటికెళ్లిన జిల్లా కలెక్టర్..

టీచర్ అవతారం ఎత్తి క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పాఠాలు బోధించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మరో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. త్వరలో పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో.. టెన్త్ ఎగ్జాగమ్స్ కోసం ప్రిపేర్ అవుతోన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం తన వంతు సాయం చేయాలని కలెక్టర్ భావించారు. 'హాస్టల్ నిద్ర'లో భాగంగా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో నిద్రించిన ఆయన.. తెల్లవారుజామున 5.30 గంటలకు ఎలాంటి సమాచారం లేకుండా శేరి గూడెం గ్రామాని కి చెందిన పదో తరగతి విద్యార్థి భరత్ చంద్ర ఇంటి తలుపు తట్టారు. అనంతరం తనను తాను పరిచయం చేసుకున్నారు. తెల్లారక ముందే కలెక్టర్ తమ ఇంటికి రావడంతో ఆ విద్యార్థి అవాక్కయ్యాడు. భరత్ చంద్ర చారికి తండ్రి లేకపోవడంతో తల్లి కష్టపడి చదివిస్తోంది. కుటుంబ ఆర్థిక స్థితిగతుల గురించి ఆరా తీసిన కలెక్టర్ హనుమంతరావు టెన్త్ ఎగ్జామ్స్ కోసం ఎలా సన్నద్ధం అవుతున్నావని అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదువాలని విద్యార్థికి కలెక్టర్ సూచించారు. టెన్త్ పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతినెలా 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం చేస్తానని ఈ సందర్భంగా భరత్ చంద్రకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఫిబ్రవరి నెలకు సంబంధించి రూ. 5వేలను విద్యార్థి భరత్ చంద్ర చారికి అందించారు. చదువుకునేందుకు స్టడీ చైర్‌తో పాటు రైటింగ్ ప్యాడ్‌ను సైతం అందించారు.

# కొత్త రేషన్ కార్డుల జారీలో బిగ్ ట్విస్ట్..

తెలంగాణ కొత్త రేషన్ కార్డుల జారీ విషయంతో రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త సాఫ్ట్‌వేర్ ఉపయోగించి అర్హులను సెలక్ట్ చేయాలని భావిస్తోంది. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉన్నవారికే కార్డులు మంజూరు చేయనున్నారు. గతంలో నిబంధనలకు విరుద్ధంగా కార్డుల పొందిన వారిని అర్హులుగా గుర్తంచనున్నట్లు సమాచారం.

తెలంగాణ సర్కార్ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న నాలుగు కొత్త పథకాలను ప్రారంభించగా.. అందులో రేషన్ కార్డుల జారీ కూడా ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవటంతో పెద్ద ఎత్తున అప్లికేషన్లు వచ్చాయి. దాదాపు 10 లక్షలకు పైగా దరఖాస్తులు రాగా.. గ్రామసభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తున్నారు. ఇప్పటికే మండలానికి ఓ గ్రామం చొప్పున రేషన్ కార్డుల మంజూరు చేశారు. మార్చి31 లోగా అర్హులైన అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.



అయికే అనర్హులకు కాకుండా అర్హులకు మాత్రమే కార్డులు మంజూరు చేయాలని సర్కార్ భావిస్తోంది. గతంలో అక్రమంగా కార్డులు పొందిన వారి కార్డులు కట్ చేయాలని సర్కార్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. రేషన్ కార్డులు పొందాలంటే కొన్ని నిబంధనలు ఉన్నాయి. పేదలకు మాత్రమే కార్డులు మంజూరు చేస్తారు. గ్రామీణ ప్రాంతంలో రూ. 1.50 లక్షలు, అర్బన్ రూ. 2 లక్షల్లోపు ఆదాయం ఉన్నవారికి కార్డులు జారీ చేస్తారు. ఇక భూ విస్తీర్ణం విషయానికి వస్తే.. తరి భూమి అయితే 3.5 ఎకరాలు, మాగాణి భూమి అయితే 7.5 ఎకరాలలోపు ఉండాలనే నిబంధనలు అమలు చేస్తున్నారు. ఈ నిబంధనలు పక్కాగా పాటించాలని సర్కార్ యోచిస్తోంది. అందుకు సరికొత్త సాఫ్ట్‌వేర్ ఉపయోగించి అర్హులను ఎంపిక చేయనుంది. 360 డిగ్రీ సాఫ్ట్‌వేర్ సాయంతో రేషన్ కార్డులకు అప్లై చేసుకున్న వారి ఆదాయ వివరాలను తెలుసుకోనున్నారు. ఆధార్ కార్డు ద్వారా స్కాన్ చేసి దరఖాస్తుదారులకు కారు, ఇండ్లు, ప్లాట్లు ఉన్నాయా? అనే విషయాన్ని పూర్తిగా పరిశీలిస్తున్నారు. ఒకవేళ నిబంధనలకు లోబడి లేకుంటే అలాంటి వారికి కార్డులు జారీ చేయరు. ఇప్పటికే కార్డుల పొందిన వారిని కూడా అనర్హులుగా ప్రకటించే ఛాన్స్ ఉంది. ఈ మేరకు అధికారులు కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగిదే రాష్ట్రంలో లక్షల మందికి ఉన్న రేషన్ కార్డులు పోయే పరిస్థితి ఏర్పడే ఛాన్సుంది.

# రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక అప్డేట్

రాష్ట్రంలో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల హడావుడి మొదలైంది. స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని అన్ని పార్టీలు భావిస్తున్నాయి. పోటీ చేసే అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ ఇప్పటికే సూచించింది. అభ్యర్థులు కూడా పోటీకి సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై తెలంగాణ ఎన్నికల సంఘం నుంచి కీలక అప్డేట్ వచ్చింది.

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ఫీవర్ మొదలైంది. గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. మరో 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ కానుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హింట్ ఇచ్చారు. తాజాగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక అప్డేట్ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులు, బూతులు సిద్ధం కాగా.. ఎన్నికల



నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కూడా ప్రారంభించింది. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, పోలింగ్ సిబ్బంది నియామకానికి తెలంగాణ ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు సైతం జారీ చేసింది. బీసీ ప్రత్యేక కమిషన్ త్వరలోనే రిజర్వేషన్ల ఖరారుపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఆ నివేదిక ఆధారంగానే ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి ఎన్నికల సంఘానికి ఇవ్వనుంది. ఆ రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదలకు సిద్ధమైంది. పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే శిక్షణను ప్రారంభించారు. ముందగా.. ప్రతి జిల్లాకు 10 మంది చొప్పున మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. వీరి ద్వారా జిల్లాల్లోని మిగితా సిబ్బందికి శిక్షణ ఇప్పించనున్నారు. ఇప్పటికే మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ పూర్తి కాగా.. రేపటి నుంచి జిల్లాల్లో ట్రైనింగ్ ఇవ్వనున్నారు. సర్పంచ్, వార్డమెంబర్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఇతర సిబ్బందిని ఎంపిక చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం (ఫిబ్రవరి 5) అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. సిబ్బంది సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఒకటి లేదా రెండు దఫాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఫిబ్రవరి 11న హైదరాబాద్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం కానుంది. సమావేశం తర్వాత.. ఎన్నికల షెడ్యూలుపై స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని అధికారులు అంటున్నారు. మొత్తంగా ఫిబ్రవరి మూడో వారంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

**మరో 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ కానుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హింట్ ఇచ్చారు. తాజాగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక అప్డేట్ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్‌బాక్సులు, బూతులు సిద్ధం కాగా.. ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కూడా ప్రారంభించింది.**



# ధవళేశ్వరం తరహాలో రోడ్డు కమ్ రైలు బ్రిడ్జ్..

బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలతో కలిసి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీలో పర్యటిస్తూ.. కేంద్ర మంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు నితిన్ గడ్కరి, ధర్మేంద్ర ప్రధాన్‌లను కలిసి పలు విజ్ఞప్తులు చేశారు. ముఖ్యంగా.. జనగామ నుంచి మొదలై సిరిసిల్ల వరకు వేస్తున్న నేషనల్ హైవే 368బీని వేములవాడ మీదుగా కోరుట్ల వరకు పొడిగించాలని కేంద్ర మంత్రిని కేటీఆర్ కోరారు. అలా అయితే టెంపుల్ టూరిజంతో పాటు కనెక్టివిటీ కూడా పెరుగుతుందని తెలిపారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. బీఆర్ఎర్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి.. కేంద్ర మంత్రులను కలిశారు కేటీఆర్. ఈ క్రమంలో.. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరితో భేటీ అయిన కేటీఆర్ బృందం.. తెలంగాణలో జాతీయ రహదారి విస్తరణపై కీలక విజ్ఞప్తి చేశారు. నేషనల్ హైవే 368బీ జనగామ నుంచి మొదలై కోరుట్ల వరకు వేసే అవకాశం ఉన్నప్పటికి సిరిసిల్ల వరకే ఆగిపోతోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో ఇదే నితిన్ గడ్కరీ అనుమతి ఇచ్చారని గుర్తు చేశారు.

అయితే.. ఈ నేషనల్ హైవేను కోరుట్ల వరకు పొడగించినట్టయితే.. మార్గ మధ్యలో ఉన్న వేములవాడలోని రాజేశ్వరస్వామి దేవస్థానం, జగిత్యాలలోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీనరసింహా స్వామి ఆలయాలు కూడా ఉన్నాయని ఫలితంగా టెంపుల్ టూరిజంను ప్రమోట్ చేసినట్టవుతుంది, కనెక్టివిటీ కూడా పెరుగుతుందని గడ్కరీకి విజ్ఞప్తి చేశామని తెలిపారు. నేషనల్ హైవే 368బీని మధ్య మానేరు (రాజరాజేశ్వర ప్రాజెక్టు) మీదుగా.. ధవళేశ్వరంలో ఉన్నట్టుగా రోడ్డు కం రైల్ బ్రిడ్జ్ కట్టాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. వేములవాడ మీదుగా కోరుట్ల వరకు పొడిగించినట్టయితే.. అక్కడ నేషనల్ హైవే 63 వస్తుందని.. దానికి అనుసంధానం చేయొచ్చని కేటీఆర్ తెలిపారు.

మరోవైపు.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కూడా కేటీఆర్ బృందం కలిసింది. యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది. యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందని తెలిపారు. తన అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు.

సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారని కేటీఆర్ విమర్శించారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ.. కొత్త నిబంధనలు రూపొందించారని.. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆరోపించారు. నూతన నిబంధనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. యూజీసీ నిబంధనలపై అభ్యంతరాలను ఆరు పేజీలతో నివేదిక కేంద్రమంత్రికి ఇచ్చినట్లు వివరించారు. నిబంధనలను సవరించాలని మంత్రిని కోరామన్నారు. ఇలా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని చెప్పినట్టు కేటీఆర్ పేర్కొన్నారు.

## టీపీసీసీ చీఫ్‌తో అల్లు అర్జున్ మామ భేటీ..!



తెలంగాణలో రాజకీయాలు రోజు రోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో.. మరో ఇంట్రెస్టింగ్ సీన్ చోటుచేసుకుంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి భేటీ అయ్యారు. మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కాగా.. వీరిద్దరి భేటీలో ఏ ఏ అంశాల గురించి చర్చించారన్నది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

అయితే.. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న చంద్రశేఖర్ రెడ్డి.. టికెట్ ఆశించిన భంగపడ్డారు. అనంతరం.. రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడిన సుమారు రెండు నెలల తర్వాత (ఫిబ్రవరి 2024లో) కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే.. హస్తం తీర్థం పుచ్చుకుని దాదాపు ఏడాది గడుస్తున్న వేళ.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో చంద్రశేఖర్ రెడ్డి భేటీ కావటం ఇప్పుడు సరికొత్త చర్చకు తెరలేపింది. అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారం తర్వాత చంద్రశేఖర్ రెడ్డి ఓమారు గాంధీ భవన్‌కు వెళ్లగా..

అల్లుడు అల్లు అర్జున్ విషయం గరించి ఏమైనా మాట్లాడారా .. లేకపోతే రాజకీయ విషయాలు ఏమైనా చర్చించారా అన్నది ఇప్పుడు ఆసక్తి కలిగిస్తోంది. అయితే.. అల్లు అర్జున్ అరెస్ట్ సయయంలో డిసెంబర్ 24న కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వెళ్లగా.. ఆ వ్యవహారంపై చర్చించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ నిరాకరించడంతో మాట్లాడ కుండానే వెళ్లిపోయారు. దీనిపై.. స్పందించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాత్రం.. గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్ జరుగుతుండ గా చంద్రశేఖర్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఆయన బయటకు వెళ్లిపోయాక తనతో ఫోన్‌లో మాట్లాడారని.. మళ్లీ వచ్చి తనను కలుస్తానని చెప్పారని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. అయితే.. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి తన పాత మిత్రుడేనని, కాంగ్రెస్ వాది కూడా అని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డితో తప్పకుండా మాట్లాడుతానని.. ఏదైనా విషయాలు ఉంటే చర్చించుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మళ్లీ ఇన్ని రోజులకు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వచ్చి మహేష్ కుమార్ గౌడ్‌ను కలవడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి నిధులు కేటాయించడంలో విఫలం.

## ఆర్డీఎస్,వేదవతి, గుండ్రేవుల నీటి ప్రాజెక్టులకు మొండి చేయి సిపిఐ

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం దగాకోరు తనానికి నిదర్శనమని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం రోజున సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు తిమ్మ గురుడు,కె.సీ జబ్బర్, రాజీవ్, తెలిపారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తయిందనీ ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఫిబ్రవరి 28వ తేదీ నాడు 2025-26 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తీరని అన్యాయం జరిగింది
ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ,గుండ్రేవుల, రిజర్వాయర్ ప్రాజెక్టుకు మరియు గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తిచేసి కరువు వలసలు నివారిస్తామని ఆమె ఇవ్వడం జరిగిందనీ వారు తెలిపారు. ప్రస్తుతం బడ్జెట్లో నిధులు కేటాయింపులు చేస్తారని జిల్లా ప్రజలు ఆశించారు. సాగునీటి ప్రాజెక్టుకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా నిధులు కేటాయించకుండా ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారు.జిల్లాలో పశ్చిమ ప్రాంతం పూర్తిగా కరువు కాటకాలకు నిలయంగా మారి సాగునీరు,త్రాగునీరు దొరకక ప్రజలు అలమటిస్తున్నారనీ ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల్లో సోషల్ ఎకనామిక్ సర్వే తెలిపిన నివేదికలో రాష్ట్రంలోనే అత్యధికంగా పేదరికం ఉన్న జిల్లాగా నమోదు కావడం చాలా ప్రమాదకరం, ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో కర్నూలు జిల్లా అభివృద్ధికి,సాగునీటి ప్రాజెక్టులు వేదవతి,ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్,ఎల్ ఎల్ సి హెచ్ ఎల్ సి కాలువ లకు, జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నూతన పరిశ్రమల ఏర్పాటుకు అధిక నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరంఉందనీ. పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తే లక్షలాది ఎకరాలకు సాగునీరు ప్రజలకు త్రాగు నీరు లభిస్తుంది.బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు జిల్లా సమగ్ర అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వేదవతి ఆర్డీఎస్ కుడి కాలువ ఎల్.ఎల్.సి కి కేవలం 30 కోట్లు విదిల్చి చి చేతులు దులుపుకోవడం చాలా అన్యాయం,కె.సీ.కెనాల్ ఆయకట్టు భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు, కర్నూలు నగరానికి త్రాగునీరు అందించాల్సిన గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టుకు బడ్జెట్లో గుండు సున్న చుట్టారు.దీని కారణంగా రాబోయే కాలంలో జిల్లా మరింత వెనుకబాటుకు గురవుతుంది. బడ్జెట్ సమావేశాలలో సవరణలు చేసి జిల్లా అభివృద్ధికి, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి,నూతన పరిశ్రమలు ఏర్పాటుకు నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు విజేంద్ర, వీరేష్, మాలిక్, నరసింహారెడ్డి, ఖాజా, నరసింహులు,హనుమంతు, వెంకటేష ్,ఇస్మాయిల్, లోకేష్, నాగరాజు,జయన్న, ఆంజనేయులు, రఫీ,నాయుడు, విజయ్,తదితరులు పాల్గొన్నారు

## 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష స్టేషనరీ కిట్ అందుచేత....

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**





10వ తరగతి పరీక్షా ఫలితాల్లో చంద్రగిరి నియోజకవర్గం%శీ% రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవాలని డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాఎం సి.దివాకర్ రెడ్డి ఆకాంక్షించారు. డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని చంద్రగిరి,తిరుచానూరు,పెరుమాళ్ళపల్లి పంచాయతీల లోని జడ్పీ హై స్కూళ్లలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైటింగ్ ప్యాడ్లు, బుక్ లు, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్లు, షార్ప్ నర్లు గల కిట్ లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాఎం సి.దివాకర్ రెడ్డి మాట్లాడుతూ
మార్చి 17 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడంతో పాటుగా వారిని మరింత ప్రోత్సహించడం కోసం పరీక్ష స్టేషనరీ కిట్టును అందజేస్తున్నట్లు తెలిపారు.నేటి విద్యార్థులే, రేపటి ఉత్తమ పౌరులని, భవిష్యత్తు నిర్ణేతలని గుర్తు చేశారు.వారి భవిషత్తును నిర్దేశించేవి పరీక్షలేనని, ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు వ్రాసి, ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.గతకొద్దీ సంవత్సరాలుగా సామాజిక కార్యక్రమాలను చేపడుతున్న తమ ట్రస్ట్,విద్యార్థులను ప్రోత్సహించి,100 శాతం ఉత్తీర్ణత సాదించడం కోసం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.అలాగే పదో తరగతి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ అంటూ ప్రోత్సహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా , టీడీపీ తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మధుశేఖర్, కత్తి సుధ, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కిశోర్ రెడ్డి, దామినేడు పదవ వార్డ్ మెంబర్ రమేష్ తెలుగు యువత హరేరాం రెడ్డి, వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ బోర్డ్ డైరెక్టర్,మునిరత్నం రెడ్డి, వాసు, చెంగయ్య, బిరుదాల భాస్కర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి , డాలర్స్ గ్రూప్ యూత్ తదితరులు పాల్గొన్నారు






## రాంకో సిమెంట్ కంపెనీపై చర్యలు తీసుకోండి... జిల్లా కలెక్టర్ రాజకుమారికి ఫిర్యాదు చేసిన రైతులు...

**కొలిమిగుండ్ల, మార్చి 10, (ఉదయం న్యూస్):**

కొలిమిగుండ్ల మండలంలోని కలవటాల గ్రామానికి చెందిన రైతులు రాంకో సిమెంట్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారికి సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారు ఫిర్యాదు చేశారు. కొలిమిగుండ్ల మండలం కలవటాల గ్రామంలో ఉన్న దేవదాయ శాఖ భూములను అధికారులు రాంకో సిమెంట్ కంపెనీకి అప్పగించారని గ్రామానికి చెందిన రైతులు ఆరోపించారు. గ్రామ ప్రజలకు తెలియకుండా దేవదాయ శాఖ భూములను రాంకో సిమెంట్ కంపెనీకి అధికారులు అప్పగించడం పై కలవటాల గ్రామానికి చెందిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నుండి దేవదాయ శాఖ భూములను గ్రామం నడిబొడ్డున బహిరంగ వేలం ద్వారా వేలం ప్రకటన ద్వారా గ్రామానికి చెందిన రైతులు వేలంపాట పాడి భూములను సాగు చేసుకుంటున్నారు. ఇలాంటి భూములను గ్రామ ప్రజలు రైతులకు తెలియకుండా దేవదాయ శాఖ భూములను రాంకో సిమెంట్ కంపెనీకి ఎలా అప్పగిస్తారని అధికారులపై గ్రామానికి చెందిన రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా దేవదాయశాఖ భూములను రాంకో సిమెంట్ కంపెనీకి కాకుండా కలవటాల గ్రామానికి చెందేటట్లు చేయాలని రైతులు జిల్లా కలెక్టర్ రాజకుమారిని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నంద్యాల జిల్లా రైతు సంఘం నాయకులు, కలవటాల గ్రామానికి చెందిన రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి దేవదాయ శాఖ భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వారు నిరసన తెలియజేశారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు.

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**




రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎప్పుడు ముందంజలో ఉంటుంది అని తిరుపతి రూరల్ ఎంపీడీవో కె.రామచంద్ర స్పష్టం చేశారు. రాష్ట్రం ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలను అందించడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొని లబ్ధిదారులకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో తిరుపతి రూరల్ మండలం పరిధిలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు తిరుపతి రూరల్ పరిధిలో గల ఆశావాహులు పెద్ద ఎత్తున ఎం.పీ.డీ.వో కార్యాలయానికి చేరుకున్నారు. ఒక్కసారిగా పెద్ద ఎత్తున ఆశావాహులు కార్యాలయానికి చేరుకోవడం చిన్నపాటి తొక్కిసలాట మొదలైంది. వారందరినీ వారి పంచాయితీలకు కేటాయించిన కౌంటర్ల వద్దకు ఎంపీడీవో రామచంద్ర స్వయంగా పంపించేందుకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎం.పీ.డీ.వో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం తిరుపతి రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్, కాపు,రెడ్డి,కమ్మ,వైశ్య కార్పొరేషన్ పరిధిలోగల 115 యూనిట్లకు ఇంటర్వ్యూలను నిర్వహించామని అన్నారు. ఈ ఇంటర్వ్యూలను నిర్వహించడానికి దాదాపుగా 21 మంది బ్యాంకు మేనేజర్లు హాజరయ్యారని వివరించారు. ఆన్లైన్ ద్వారా 1447 మంది దరఖాస్తు చేసుకోగా ప్రస్తుతానికి 917 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని అన్నారుఇంటర్వ్యూలలో ఎన్నికైన 115 లబ్ధిదారులకు స్లాబ్ వన్, టు, త్రీ క్రమంలో లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. దాదాపుగా 2 కోట్ల 96 లక్షల విలువగల రుణాలను అందజేయను నామని అన్నారు.

## దివ్యాంగులకు 2016వ హక్కుల చట్టం అమలు చేయాలి

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**



సోమవారం:-ఆదోని వైస్సార్సీపీ దివ్యాంగుల మండల అధ్యక్షులు పి.హనుమంత రెడ్డి
రాష్ట్ర ప్రభుత్వంలో జరుగుతున్న పింఛన్లు ఏరువేత ద్వారా దివ్యాంగులకు అన్యాయం చేసే కార్యక్రమం కూటమి ప్రభుత్వం మొదలుపెట్టింది అలాగే ఈ చర్య ద్వారా నిజమైన దివ్యాంగులకు అన్యాయం జరిగితే రాష్ట్ర స్థాయిలో పోరాటాలు చేయడానికి దివ్యాంగుల సిద్ధంగా ఉన్నామని ఆదోని వైఎస్ఆర్సిపి దివ్యాంగుల మండల అధ్యక్షులు పి.హనుమంత రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. రాష్ట్రంలో దివ్యాంగులకు 5% రిజర్వేషన్ ప్రకారం దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు రాజ్యాంగం ప్రకారం దివ్యాంగుల హక్కులను కాలయాపన చేస్తే చూస్తూ ఊరుకోమని రాష్ట్రస్థాయిలో ఉద్యమించడానికి వెనుకడబోమని అలాగే రాష్ట్రంలో దివ్యాంగులకు 2016వ హక్కుల చట్టం అమలు చేయాలని కూటమి ప్రభుత్వం డిమాండ్ చేయడం జరిగింది. దివ్యాంగులపై సంక్షేమం గురించి శ్రద్ధగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దివ్యాంగులకు మోటార్ సైకిల్,ఇంటిస్థలాలు,కార్పొరేషన్లు, ఇల్లు మంజూరు, మ్యారేజ్ గిఫ్ట్ అర్హులైన దివ్యాంగులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కుటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సర్వేజనా సుఖినోభవంతు సమృద్ధిగా వర్షాలు కురుస్తూ ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని వేడుకోవడం జరిగింది.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు తీసుకెళ్ళాలి ఆ వేములవాడ రాజన్న ఆశీర్వాదం ఇవ్వాలి.
వేములవాడ అభివృద్ధి కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకెళ్లే బలాన్ని కూడా ఇవ్వాలని వేడుకున్న.

## సమాజంలో మహిళల విద్య వ్యాప్తి కోసం అలుపెరుగని పోరాటం

**ఉదయం న్యూస్ వనపర్తి**



సమాజంలో మహిళల విద్య వ్యాప్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన తొలి ఉపాధ్యాయురాలు గొప్ప సంఘసంస్కర్త, బీసీల ఆరాధ్య దైవం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు లు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక. ఈరోజు ఉదయం అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ నివాసం దగ్గర సభ్యులందరూ సమావేశమై సావిత్రిబాయి పూలే పటం పెట్టి దండ వేసి పూలతో ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సభ్యులను మాట్లాడుతూ,తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడబిడ్డలకు విద్యా ప్రదాత అయిన సావిత్రి బాయి పూలే గారు వారి చదువు చెప్పడమే కాక, కాక సాంఘిక దురాచారాలు పై పోరాడిన తొలి మహిళ అని, స్త్రీల హక్కులకై పోరాడి, సమాజానికి ఆదర్శ మహిళగా పేరు తెచ్చుకున్నరని, బీసీల ఆరాధ్య దేవత అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్,బీజేపీ నేత రాజానగరం రవి, పుట్టపాక బాలు, శివకుమార్ ,కృష్ణయ్య,నాగరాజు, రామస్వామి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేదలపై LRS భారం, ప్రభుత్వం 75% మినహాయింపు ఇవ్వాలి,

**ఉదయం న్యూస్ వనపర్తి**



పాత పద్ధతిలోనే గ్రామ పంచాయతి లేఔట్స్ పై మిగిలి ఉన్న ప్లాట్స్ లా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలి, బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అన్సర్ హుస్సేన్. హైదరాబాద్ దిల్సుఖ్నగర్ లో గల బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అన్సార్ హుస్సేన్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి సంపాదించి అప్పుచేసి ప్లాట్లు కొనుగోలు చేసిన పేద ప్రజలపై LRS భారాన్ని మోపిన ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీ లేఔట్స్ లో నెలసరి వెయ్యి నుండీ రెండు వేల రూపాయలు కిస్తుల చొప్పున తీసుకున్న ప్లాట్ల పై ప్రభుత్వం L R S రూపంలో భారం వేయడం భవ్యం కాదని తెలిపారు. ఇప్పుడున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎల్ఆర్ఎస్ ను రద్దు చేస్తామని చెప్పి ఇప్పుడు మార్చి 31 లోగా ఎల్ఆర్ఎస్ కట్టుకున్న వారికి 25% మినహాయింపు ఇవ్వడం జరుగుతుందని పంచాయతీ సెక్రటరీస్ మరియు మున్సిపల్ అధికారులు ఫోన్లు చేసి యాజమాన్యాలపై ఒత్తిడి చేయడం భవ్యం కాదని తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఎల్ఆర్ఎస్ పూర్తి పేమెంట్స్ ఉంటేనే రిజిస్ట్రేషన్ చేస్తామని కొందరు సబ్ రిజిస్ట్రర్స్ ఫ్లాట్స్ యజమాన్యాలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఎల్లారెస్ లో 75% మినహాయింపు ఇచ్చి వాటిని విడతల వారీగా పేమెంట్ చేసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. గ్రామపంచాయతీ లేఅవుట్స్ పై మిగిలి ఉన్న ప్లాట్లను ఎల్ఆర్ఎస్ కు సంబంధం లేకుండా పాత పద్ధతిలోనే వెంటనే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు అలాగే జిహెచ్ఎంసి పరిధిలో హైడ్రా విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నదని ప్లాట్లు తీసుకున్నా యజమానులు ఎంతో భయభ్రాంతులకు గురి అవుతున్నారని చెప్పారు. ఇంతకుముందు ప్రభుత్వమే అనుమతులు ఇచ్చి ఇప్పుడు ప్రజలకు భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదని తెలిపారు, జిహెచ్ఎంసి
క్యాలెండర్ను రాష్ట్ర అధ్యక్షులు అన్సార్ హుస్సేన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధ్యక్షులు ఏ.ప్రభాకర్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సురేష్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు యాదమ్మ , శివప్రసాద్ ప్రమోద్ కుమార్ , ghmc వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ సుధాకర్ , కార్యవర్గ సభ్యులు ధర్మ , మోహన్ లక్ష్మి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

**రాయచోటి, మార్చి 10:(ఉదయం ప్రతినిధి)**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా సంయుక్త కలెక్టర్లి అందజేశారు.ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులులి ఇలా ఉన్నాయతంబళ్లపల్లి మండలానికి చెందిన నాగరాజు నాయక్ తను వికలాంగుడినని తనకు ప్రభుత్వం వారు మూడు చక్రాల ఎలక్ట్రిక్ స్కూటర్ను ఇప్పించగలరని జిల్లా సంయుక్త కలెక్టర్కు విన్నవించుకున్నారు.రాయచోటి మండలానికి చెందిన అబ్దుల్ సత్తార్ తనకు రైతు భరోసా నగదు అందడం లేదని తనకు రైతు భరోసా అందేలా చూడగలరని జిల్లా సంయుక్త కలెక్టర్కు విన్నవించుకున్నారు.రాయచోటి మండలానికి చెందిన శేషాద్రి నాయుడు తాను ఒక ఆటో నడుపుకొని జీవనం సాగిస్తున్నానని తనకు ఇంటి స్థలం గాని ఇల్లు గాని లేదని తనకు ఇంటి స్థలం ఇప్పించవలసిందిగా జిల్లా సంయుక్త కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదనరావు, ఎస్ డి సి రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డాలీ ఛాయ్ వాలాతో బిల్ గేట్స్..



నాగ్‌పూర్‌కి చెందిన డాలీ ఛాయ్ వాలా స్టైల్‌కి ఫిదా అయ్యారు బిలియనీర్, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్. ప్రస్తుతం బిల్ గేట్స్, డాలీ ఛాయ్ వాలా వీడియో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. వన్ ఛాయ్ ప్లీజ్ అంటూ గేట్స్ అండగడం.. డాల్ ఛాయ్ వాలా తనదైన స్టైల్ లో ఛాయ్ చేసి ఇవ్వడం ఆ వీడియోలో చూడొచ్చు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, అపర కుబేరుడు బిల్ గేట్స్ ఇటీవల ఇండియాలో పర్యటించారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన ఈ పర్యటన అనంతరం ఇన్‌స్టా గ్రామ్‌లో పోస్ట్ చేసిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అందులో బిల్ గేట్స్ తో నాగ్‌పూర్‌కి చెందిన డాలీ ఛాయ్ వాలా ఉన్నారు. డాలీ ఛాయ్ వాలా స్టైల్‌కి ఫిదా అయిపోయిన బిల్ గేట్స్.. వన్ చాయ్ ప్లీస్ అంటూ అతని వద్దకు వెళ్లి టీ తాగారు. ఇప్పుడు ఈ వీడియో తెగ వైరల్‌గా మారింది.

తనదైన శైలిలో ఛాయ్ తయారు చేసి హీరో స్టైల్ లో సర్వ్ చేసే ఫేమస్ ఛాయ్ వాలా డాలీ టీ స్టాల్ వద్ద బిల్ గేట్స్ ఛాయ్ తాగారు. వన్ ఛాయ్ ప్లీజ్ అంటూ ప్రత్యేకంగా టీ తయారు చేయించుకుని ఆస్వాదించారు. భారత్ లో ఎక్కడికి వెళ్లినా ఇన్నోవేషన్ కనిపిస్తుందని, సింపుల్ టీ తయారు చేసేటప్పుడు కూడా.. అంటూ క్యాప్షన్ ఇస్తూ ఈ వీడియోను బిల్ గేట్స్ తన ఇన్‌స్టా పేజీలో షేర్ చేశారు. ఈ వీడియో ఇప్పుడు తెగ చక్కర్లు కొడుతోంది. ఇది నిజమేనా, బిల్ గేట్స్ నిజంగానే డాలీ ఛాయ్ వాలా టీ స్టాల్ వద్దకు వెళ్లి టీ తాగారా? అని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. మరికొందరు. ఇది డీప్ ఫేక్, లేదా ఏఐ జనరేటివి వీడియో అయి ఉంటుందని, లేకపోతే బిల్ గేట్స్ వచ్చి టీ తాగడమేంటని ఎవరికి వచ్చినట్లు వారు కామెంట్లు చేస్తున్నారు.

బిల్ గేట్స్ షేర్ చేసిన వీడియోను సుమారు 41 లక్షల మంది లైక్ చేశారు. అంటే ఏ స్థాయిలో అది సోషల్ మీడియాలో వైరల్ అయిందో ఊహించవచ్చు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ లో రవీంద్రనాథ్ ఠాగూర్ మార్గ్ లో డాలీ టీ స్టాల్ ఉంది. అతడి వేషధారణ, ప్రత్యేకంగా టీ తయారు చేసే విధానం, టీ గ్లాస్ అందించే స్టైల్, సిగరెట్లు అందించే స్టైల్ తో సోషల్ మీడియలో పాపులర్ గా మారిపోయాడు. అతనికి 10 వేల మందికిపైగా ఫాలోవర్లు ఉన్నారు. అతని టీ తయారీ విధానంపై సోషల్ మీడియాలో చాలా వీడియోలు ఉన్నాయి. ఈ క్రమంలోనే బిల్ గేట్స్ దృష్టిని ఆకర్షించినట్లు తెలుస్తోంది.

అయితే, తాను టీ సర్వ్ చేసింది బిల్ గేట్స్ అని మొదట తెలియదని డాలీ చెప్పడం గమనార్హం. తాను హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్ కి వెళ్లిన తర్వాత బిల్ గేట్స్ షేర్ చేసిన ఈ వీడియోను చూశానని, అప్పుడే తాను టీ సర్వ్ చేసింది బిల్ గేట్స్ కి అని తెలిసిందన్నాడు. తనను టీ తయారు చేసేందుకు హైదరాబాద్ పిలిచారని, బిల్ గేట్స్ వచ్చినప్పుడు ఎవరో ఫారెనర్ అయి ఉంటారని భావించినట్లు ఓ వార్తా సంస్థతో తెలిపాడు డాలీ. కానీ, నిజంగా ఆయన బిల్ గేట్స్ అని తనకు అస్సలు ఐడియా లేదన్నాడు. ఆయనే అని తెలిశాక చాలా సంతోషంగా ఉందన్నాడు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి టీ తయారు చేసి ఇవ్వాలని కోరుకుంటున్నట్లు డాలీ ఛాయ్ వాలా చెప్పుకొచ్చాడు.

# కారు లోన్ కావాలా? ఏ బ్యాంకులో వడ్డీ రేట్లు ఎంతెంత?

మీరు లోన్ తీసుకుని కారు కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? ఏ బ్యాంకులో తక్కువ వడ్డీ రేటు ఉందో తెలుసుకోవాలనుకుంటున్నారా? అయితే ఇది మీకోసమే. కారు లోన్లపై వివిధ బ్యాంకులు వసూలు చేసే వడ్డీ రేట్ల జాబితా ఇప్పుడు మనం తెలుసుకుందాం.


మన దేశంలో కార్లు కొనేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. సొంత ఇల్లు, కారు అనేది సగటు భారతీయుడి కల. ఈ కొత్త ఏడాది 2024, జనవరి నెలలో దేశవ్యాప్తంగా ఏకంగా 3.94 లక్షల కార్ల విక్రయాలు జరిగాయంటేనే తెలుస్తోంది ఏ స్థాయిలో కార్లకు డిమాండ్ ఉందో అని. ఇందుకు చాలా కారణాలే ఉన్నాయి. అందులో ప్రధానమైనది దాదాపు అన్ని బ్యాంకులు కార్ల కొనుగోలుకు విరివిగా లోన్లు మంజూరు చేయడం. తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తుండడం అని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. బ్యాంకులు క్రెడిట్ స్కోర్ 750, అంత కంటే ఎక్కువగా ఉన్న వారికి తక్కువ వడ్డీకే లోన్స్ ఇస్తున్నాయి. అలాగే చాలా బ్యాంకులు కారు ఆన్ రోడ్ ధలో 80 శాతం నుంచి 90 శాతం వరకు రుణాలు ఇస్తున్నాయి. దీంతో కొత్త కారు కొనుగోలు చేయాలని భావిస్తున్న వారు ఈజీగా లోన్ పొంది తమ కలను నెరవేర్చుకుంటారు. మీరు కూడా కొత్త కారు కొనుగోలు చేయాలనుకుంటే బ్యాంకులు విధించే వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజలు, రీపేమెంట్ ఛార్జీల వంటి వాటి గురించి తెలుసుకోవడం మంచిద. ఇప్పుడు వివిధ బ్యాంకుల్లో కారు లోన్లపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. కెనరా బ్యాంకులో కారు లోన్లపై వార్షిక వడ్డీ రేటు 8.70 శాతంగా ఉంది.



యూనియన్ బ్యాంకులో కారు రుణాలపై సంవత్సరానికి వడ్డీ రేటు 8.70 శాతం నుంచి మొదలవుతోంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కారు లోన్లపై వార్షిక వడ్డీ 8.75 శాతం నుంచి ప్రారంభమవుతుంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కారు రుణాలపై వడ్డీ రేట్లు 8.75 శాతం నుంచి ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడీబీఐ బ్యాంకులో కారు లోన్ వడ్డీ రేట్లు 8.80 శాతంగా ఉన్నాయి. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఫెడర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో కారు రుణాలపై వడ్డీ రేట్లు 8.85 శాతం నుంచి మొదలవుతున్నాయి.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లో వడ్డీ రేటు 8.95 శాతంగా ఉంది. కర్ణాటక బ్యాంకులో కారు లోన్ వడ్డీ 8.98 శాతం నుంచి ప్రారంభమవుతోంది. ఐసీఐఎఐ బ్యాంకులో కారు రుణాలపై వడ్డీ రేటు 9.10 శాతంగా ఉంది. యాక్సిస్ బ్యాంకులో కారు లోన్ వడ్డీ రేటు 8.20 శాతం నుంచి మొదలవుతోంది. సౌత్ ఇండియన్ బ్యాంకులో కారు లోన్ వడ్డీ 9.27 శాతంగా ఉంది. కరూర్ వైశ్యా బ్యాంకులో కారు రుణాలపై వడ్డీ రేట్లు 9.55 శాతం నుంచి ప్రారంభమవుతున్నాయి. తమిళనాడు మర్కంటైల్ బ్యాంకులో వడ్డీ రేటు 10.70 శాతంగా ఉన్నాయి.

# కోటీశ్వరుల్ని చేసిన సిప్..



మీరు ప్రతి నెలా సంపాదన నుంచి ఏమైనా పొదుపు చేస్తున్నారా? దీనిని పెట్టుబడులకు మళ్లిస్తున్నారా? అయితే మ్యూచువల్ ఫండ్లలో సిప్ విధానంలో మదుపు చేస్తే దీర్ఘకాలంలో మంచి రిటర్న్ అందుకోవచ్చు. నెలకు కొంత మొత్తంలో పెట్టుబడి పెట్టుకుంటూ పోతే కొన్నేళ్లలోనే ఎన్నో రెట్ల రాబడి వస్తుంది. ఇలా సిప్ విధానంలో కోటీశ్వరుల్ని చేసిన ఒక ఫండ్ గురించి చూద్దాం. మీరు చిన్నప్పుడు చక్రవడ్డీ (కాంపౌండ్ ఇంట్రెస్ట్) గురించి వినే ఉంటారు. ఇక్కడ తొలుత అసలుపై వడ్డీ వర్తిస్తే.. రెండో సంవత్సరంలో అసలుకు వచ్చిన వడ్డీ.. అసలు అవుతుంది. మళ్లీ దీనిపై వడ్డీ వస్తుంది. ఇలా ఏటా అసలు, వడ్డీ పెరుగుకుంటూ పోతూనే ఉంటుంది. దీంతో బంపర్ రిటర్న్ అందుకోవచ్చు. ఇక మ్యూచువల్ ఫండ్లలో ఇలా కాంపౌండ్ ఇంట్రెస్ట్‌తోనే రిటర్న్ ఎక్కువ వస్తాయని చెప్పొచ్చు. ప్రముఖ శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ కాంపౌండింగ్‌ను ప్రపంచ ఎనిమిదో వింతగా అభివర్ణించారు. ఇదో మ్యాజిక్ అని చెబుతుంటారు నిపుణులు. అందుకే ఎక్కువ రాబడి అందుకునేందుకు చాలా మంది మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులపై ఆసక్తి చూపిస్తుంటారు.

ఇలా కాంపౌండ్ ఇంట్రెస్ట్‌తో ఇన్వెస్టర్ల తలరాత మార్చిన ఒక మిడ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్ గురించి తెలుసుకుందాం. మ్యూచువల్ ఫండ్లలో సిప్ విధానంపై చాలా మంది ఇంట్రెస్ట్ ఉంటుంది. ఇక్కడ ప్రతి నెలా కొంత మొత్తంలో పెట్టుబడి పెట్టుకుంటూ పోవొచ్చు. ఎడెల్‌వీస్ మిడ్ క్యాప్ ఫండ్ సగటున ఏడాదికి 20.1 శాతం చొప్పున రిటర్న్ ఇచ్చింది. ఇది లాంఛ్ అయి 16 సంవత్సరాలు అయింది.

నెలకు రూ. 10 వేల చొప్పున ఈ ఫండ్‌లో సిప్ ద్వారా పెట్టుబడి పెట్టుకుంటూ పోయినవారికి గణనీయమైన లాభాలు వచ్చాయి. ఏడాది వ్యవధిలో 52 శాతం రిటర్న్ ఇవ్వగా.. మూడేళ్లలో 27 శాతం చొప్పున రిటర్న్ ఇచ్చింది. నెలకు రూ. 10 వేలతో ఏడాదికి చూస్తే రూ.1.20 లక్షల పెట్టుబడిని రూ. 1.51 లక్షలు చేసింది.

ఇలాగే మూడేళ్లలో అయితే 27.2 శాతం చొప్పున రిటర్న్ ప్రకారం మీ పెట్టుబడి రూ.3.6 లక్షలు కాగా.. చేతికి రూ. 5.33 లక్షలొచ్చాయి. అదే ఐదేళ్లలో చూస్తే నెలకు రూ. 10 వేల చొప్పున పెట్టుబడి రూ. 6 లక్షలు అవుతుంది. ఇక్కడ వార్షిక ప్రాతిపదికన 29.13 శాతం రాబడి రాగా.. చేతికి రూ. 12.26 లక్షలు వచ్చాయి. ఇక్కడ పెట్టుబడి రెట్టింపు అయిందని చెప్పొచ్చు. కాంపౌండ్ ఇంట్రెస్ట్ మ్యాజిక్ సమయం గడుస్తుంటే తెలుస్తుంటుంది. ఎన్ని సంవత్సరాలు ఎక్కువగా పెట్టుబడి పెడితే అంత ఎక్కువ లాభం పొందే అవకాశం ఉంటుంది. ఇక ఈ స్కీం 2007 డిసెంబర్‌లో లాంఛ్ అయింది. అంటే 16 సంవత్సరాలు గడిచాయి. అప్పుడు ఈ ఫండ్‌లో నెలకు రూ. 10 వేల సిప్ ప్రారంభించిన వారి పెట్టుబడి ఇప్పుడు రూ. 19.2 లక్షలకు చేరింది. ఇక్కడ సగటున 20.1 శాతం రిటర్న్ చొప్పున చేతికి రూ. 1.20 కోట్లు వచ్చాయి. దాదాపు పెట్టుబడి 6 రెట్లు పెరగడం విశేషం.

# పీఎం కిసాన్ 16 విడత రూ.2 వేలు మీకు రాలేదా?

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 16వ విడత సాయం విడుదల చేసింది కేంద్రం. 9 కోట్ల మందికిపైగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. ఓసారి చూసుకుని సరిచేసుకోండి మరి. మిమ్మల్ని అర్థం చేసుకోవడంలో మాకు సహాయపడండి, ఇది మా కంటెంట్‌ను మరింత బాగా అందించడంలో సహాయపడు తుంది. గత నెల ఫిబ్రవరి 28, 2024 రోజున మహారాష్ట్రలోని యావత్మాల్ పర్యటన సందర్భంగా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 16వ విడత సాయం విడుదల చేశారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. 9 కోట్ల మందికిపైగా రైతుల ఖతాల్లో రూ.21 వేల కోట్లు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జమ చేశారు. అయితే, చాలా మంది రైతుల ఖాతాల్లో డబ్బులు పడలేదని తెలుస్తోంది. మీకు కూడా పీఎం కిసాన్ 16వ విడత డబ్బులు అందలేదా? అయితే, అందుకు గల కారణాలేంటో తెలుసుకోవాలనుకుంటున్నా రా? మీకు 16 విడత సాయం అందకపోవడానికి ఈ 10 కారణాల్లో ఏదో ఒకటి అయి ఉంటుంది. ఓసారి చెక్ చేసుకుని సరి చేసుకోండి. పీఎం కిసాన్ సాయం అందకపోవడానికి కారణాలు.. డూప్లికేట్ బెనిఫిషియరీ పేరు ఉండడం.. కేవైసీ పూర్తి చేయకపోవడం మినహాయింపు కేటగిరీలో ఉన్న రైతులు అయి ఉండడం దరఖాస్తు చేసుకున్నప్పుడు బ్యాంక్ కోడ్ తప్పుగా ఎంటర్ చేయడం.. బ్యాంక్ ఖాత నిలిచిపోవడం లేదా పని చేయకపోవడం, ఖాతా ట్రాన్స్‌ఫర్, ఫ్రీజ్ కావడం లబ్ధిదారుడి ఆధార్ నంబర్ బ్యాంకు ఖాతాతో లింక్ చేయకపోవడం.. కచ్చితంగా ఇవ్వాల్సిన సమాచారం అందించకపోవడం... బ్యాంక్, పోస్టాఫీసు పేరు తప్పుగా అందించడం... లబ్ధిదారుడి అకౌంట్ నంబర్ అనేది బెనిఫిషియరీ కోడ్, స్కీమ్‌కి అనుగుణంగా లేకపోవడం

బ్యాంక్ అకౌంట్, ఆధారం నంబర్ అనేది ఇన్‌వాలిడ్ గా ఉండడం ఫిర్యాదు ఎలా చేయాలి? పీఎం కిసాన్ 16 విడత సాయం అందుకునేందుకు అర్హత ఉన్నప్పటికీ రూ.2 వేలు అందని రైతులు ఉంటే వారు పీఎం కిసాన్ హెల్ప్ డెస్క్ ద్వారా ఫిర్యాదు ఫైల్ చేయవచ్చు. వారంలో సోమవారం నుంచి శుక్రవారం వరకు ఎప్పుడైనా కంప్లైయింట్ చేయవచ్చు. అలాగే ఇ-మెయిల్ ద్వారా మీ సమస్యను రిజిస్టర్ చేయవచ్చు. అలాగే పీఎం కిసాన్ హెల్ప్ లైన్ నంబర్లు 155261 / 011-24300606, పీఎం కిసాన్ టోల్ ఫ్రీ నంబర్ 1800-115-526 ద్వారా మీరు మీ సమస్యను వివరించి పరిష్కరించుకోవచ్చు. కొన్ని రోజుల్లోనే మీ బెల్లీ ఫ్యాట్ ని తగ్గించుకోండి. కేవైసీ పూర్తి చేయడం ఎలా? ఇప్పటికీ ఇంకా కేవైసీ పూర్తి చేయని వారు వెంటనే పూర్తి చేసుకోవడం మంచిది. అందులో పీఎం కిసాన్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా ఓటీపీ ఆధారితి ఈ-కేవైసీ పూర్తి చేయవచ్చు. సమీపంలోని కామన్ సర్వీసె సెంటర్‌కి వెళ్లి బయోమెట్రిక్ ఆధారిత ఇ-కేవైసీ చేయవచ్చు. అలాగే పీఎం కిసాన్ మొబైల్ యాప్ ద్వారా ఫేస్ అథెంటికేషన్ ద్వారా ఇ-కేవైసీ పూర్తి చేయవచ్చు.

# ముంబై పేలుళ్ల సూత్రధారి అజామ్ ఛీమా పాకిస్థాన్‌లో మృతి





దేశ ఆర్థిక రాజధాని అయిన ముంబైలో 2008 లో పాక్ నుంచి వచ్చిన ఉగ్రవాదులు చేసిన మారణ హోమాన్ని ఇప్పటికీ భారత దేశం మరిచిపోలేకపోతోంది. 10 మంది ఉగ్రవాదులు.. ముంబైలోకి ఆయుధాలతో చొరబడి ఇష్టం వచ్చినట్లు కాల్పులకు తెగబడటం.. అందులో 166 మంది చనిపోవడం ఇప్పటికీ కన్నీటిని మిగిల్చింది. ఈ ఘటన జరిగి 16 ఏళ్లు పూర్తయినా వాటి తాలూకు గాయాలు మనల్ని వెంటాడుతూనే ఉన్నాయి. తాజాగా ఆ భయంకరమైన ఉగ్రదాడికి కీలక సూత్రధారిగా ఉన్న ఉగ్రవాది పాకిస్థాన్‌లో మృతి చెందాడు.

భారత్ సహా ప్రపంచ దేశాల్లో ఉగ్రదాడులకు పాల్పడిన వారికి, ఆ ఉగ్రదాడులకు కుట్రలు పన్నిన వారికి పాకిస్థాన్ స్వర్గధామం అని అందరికీ తెలిసిందే. ప్రపంచంలో ఏ మూలన ఉగ్రదాడి జరిగినా దాని మూలాలు పాకిస్థాన్‌లో ఉంటాయి. పాకిస్థాన్ గడ్డపై నుంచి ప్రపంచ దేశాల్లో ఉగ్రదాడులకు ఆదేశాలు వెళ్తాయి. ఇతర దేశాల్లో దాడులు చేసి.. దర్జాగా పాకిస్థాన్‌లో ఆశ్రయం పొందున్న ఉగ్రవాదులు చాలా మందే ఉన్నారు. భారత్‌లో కూడా జరిగిన ఎన్నో ఉగ్రదాడులు పాక్ ప్రేరేపితం అని తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల పాకిస్థాన్‌లో వరుసగా ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల ముఖ్య నేతలు హతం కావడం చూస్తూనే ఉన్నాం. 26/11 ముంబై పేలుళ్లకు కీలక సూత్రధారి తాజాగా పాకిస్థాన్‌లో చనిపోయాడు.

దాదాపు 16 ఏళ్ల క్రితం ముంబైలో మారణహోమానికి కుట్ర పన్నిన లష్కరే తోయిబా కీలక సూత్రధారి అజామ్ ఛీమా గుండెపోటుతో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయాడు. లష్కరే తోయిబా సీనియర్ కమాండర్ అయిన అజామ్ ఛీమా హార్ట్ ఎటాక్ కారణంగా చనిపోయినట్లు సమాచారం. పాకిస్థాన్‌లోని ఫైసలాబాద్ నగరంలో అజామ్ ఛీమా ప్రాణాలు కోల్పోయినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. అజామ్ ఛీమా మృతదేహానికి మల్కాన్‌వాలాలో అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ఉగ్ర సంస్థకు చెందిన 10 మంది ఉగ్రవాదులు 2008 నవంబరు 26 వ తేదీన ముంబైలో మారణహోమానికి పాల్పడ్డారు. కొలాబా సముద్ర తీరం నుంచి ముంబైలోకి ప్రవేశించిన ఉగ్రవాదులు.. టీమ్‌లుగా విడిపోయి ముంబైలో రద్దీగా ఉండే ప్రముఖ ప్రాంతాల్లో కాల్పులకు తెగబడ్డారు. ఈ మారణ హోమం దాదాపు 60 గంటల పాటు సాగింది. ఆ ఘోర ఘటనలో భారత్‌తోపాటు విదేశీయులు కలిపి మొత్తం 166 మంది ప్రజలు చనిపోయారు. చనిపోయిన వారిలో ఆరుగురు అమెరికన్లు కూడా ఉన్నారు. అజామ్ ఛీమా ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చాడని అమెరికా నిఘా వర్గాలు గుర్తించగా.. అతడి పేరును మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ జాబితాలో చేర్చింది. అజామ్ ఛీమా కేవలం 26/11 ముంబై పేలుళ్లు మాత్రమే కాకుండా దేశంలోని ఇతర బాంబు పేలుళ్లకు కూడా కీలక సూత్రధారిగా ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. 2006 లో ముంబై రైళ్లలో జరిగిన బాంబు పేలుళ్ల వెనుక కూడా అజామ్ ఛీమా హస్తం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఆ దుర్ఘటనలో 188 మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా.. 800 ల మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఇక 2008 ముంబై దాడులు మాత్రం భారత దేశ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది.

# రామేశ్వరం కేఫ్ నా బిడ్డ లాంటిది.. పేలుడు ఘటనపై స్పందించిన ఓనర్..

రామేశ్వరం కేఫ్ పేలుడు ఘటన దేశం మొత్తాన్ని ఉలిక్కిపడేలా చేసింది. బెంగళూరులో చోటు చేసుకున్న ఈ బాంబు పేలుడుతో దేశంలోని మిగిలిన నగరాలు హై అలర్ట్ అయ్యాయి. ఈ క్రమంలోనే బాంబ్ బ్లాస్ట్‌కు సంబంధించి రామేశ్వరం కేఫ్ ఓనర్ స్పందించారు. ఆ కేఫ్ తమ సొంత బిడ్డ లాంటిదని.. అందులో పేలుడు సంభవించడం తీవ్రంగా బాధించిందని పేర్కొన్నారు. త్వరలోనే కేఫ్ యథావిధిగా పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పేలుడు ఘటనలో గాయపడిన వారికి సహాయం చేస్తామని స్పష్టం చేశారు. బెంగళూరు రామేశ్వరం కేఫ్ బాంబు పేలుడు ప్రస్తుతం దేశం మొత్తం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనను ఛేధించేందుకు పోలీసులు, దర్యాప్తు సంస్థలు ముమ్మర దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో నిందితుడిని ఇప్పటికే సీసీటీవీల ద్వారా గుర్తించిన పోలీసులు.. అతడి కోసం వేట కొనసాగిస్తున్నారు. ఇక ఈ కేసులో సీసీటీవీ ఫుటేజీ కీలకంగా మారింది. ఆ బాంబు పెట్టి వెళ్లిన వ్యక్తి ముఖాన్ని స్పష్టంగా గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. ఈ రామేశ్వరం కేఫ్ పేలుడు ఘటనలో దాని యజమానులు స్పందించారు.కేఫ్‌లో పేలుడుకు పాల్పడిన నిందితుడు సీసీటీవీ కెమెరాల్లో చిక్కారని పేర్కొన్నారు. ఈ ఘటనపై రామేశ్వరం కేఫ్ ఓనర్లు రాఘవేంద్రరావు, దివ్య రాఘవేంద్రరావు. ఈ ఘటన జరిగిన తర్వాత దివ్య రాఘవేంద్రరావు బెంగళూరులోని వైట్‌ఫీల్డ్‌లోని రామేశ్వరం కేఫ్‌లో జరిగిన పేలుడుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ పేలుడు ఘటన జరిగిన సమయంలో తన వద్ద తన సెల్‌ఫోన్ లేదని.. ఆ తర్వాత వచ్చి చూసేసరికి చాలా మిస్ కాల్స్ ఉన్నాయని తెలిపారు. వెంటనే రామేశ్వరం కేఫ్ సిబ్బందికి ఫోన్ చేయగా.. జరిగిన విషయాన్ని వారు వివరించారని వెల్లడించారు. పేలుడు జరగ్గానే కిచెన్‌లో ఏదో పేలిందని తాము మొదట అనుకున్నామని.. కానీ కిచెన్ సిబ్బంది ఎవరూ గాయపడ లేదని.. అక్కడ ఎలాంటి రక్తం, గాయాలు లేకపోవడంతో కేఫ్ లోపల పేలుడు జరిగినట్లు గుర్తించినట్లు చెప్పారు. ఆ తర్వాత కేఫ్‌లోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా.. ఓ అనుమానితుడిని గుర్తించినట్లు వెల్లడించారు. మాస్క్, మఫ్లర్ ధరించిన ఓ వ్యక్తి బిల్లింగ్ కౌంటర్ వద్దకు వచ్చి రవ్వ ఇడ్లీ ఆర్డర్ చేశాడని దివ్య రాఘవేంద్రరావు వివరించారు. ఆ వ్యక్తి ఆర్డర్ తీసుకున్న తర్వాత కేఫ్‌లోని ఒక మూలకు కూర్చున్నాడని.. ఆ రవ్వ ఇడ్లీని తిన్న తర్వాత రెస్టారెంట్ నుంచి బయటికి వెళ్లేముందు తాను తీసుకువచ్చిన బ్యాగును ఆ మూలకు పెట్టి వెళ్లిపోయాడని పేర్కొన్నారు. ఆ వ్యక్తి కేఫ్ నుంచి బయటికి వెళ్లిన కొద్దిసేపటి తర్వాత పేలుడు సంభవించిందని చెప్పారు. అదృష్టవశాత్తూ పేలుడు జరిగిన ప్రదేశంలో గ్యాస్ సిలిండర్లు లేవని తెలిపారు.

ఇక తాను ఇటీవలే ఒక బిడ్డకు జన్మనిచ్చానని దివ్య రాఘవేంద్రరావు వెల్లడించారు. రామేశ్వరం కేఫ్‌ను కూడా తమ బిడ్డ లాగే చూసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. తన బిడ్డకు, రామేశ్వరం కేఫ్‌కు ఎలాంటి తేడా లేదని తెలిపారు. తన రామేశ్వరం కేఫ్‌కు జరిగిన నష్టం తమను చాలా బాధ కలిగించిందని చెప్పారు. ఈ సందర్భంగా రామేశ్వర కేఫ్ కస్టమర్లకు ఆమె హామీ ఇచ్చారు. అతి తొందర్లోనే రామేశ్వరం కేఫ్ బలంగా తిరిగి వస్తుందని పేర్కొన్నారు. అప్పుడు రామేశ్వరం కేఫ్ మరింత పటిష్ఠమైన భద్రత, ఇతర సెక్యూరిటీ సిస్టమ్‌లతో పనిచేస్తుందని దివ్య రాఘవేంద్ర రావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రామేశ్వరం కేఫ్ పేలుడు ఘటనలో గాయపడిన వారికి సహాయం చేస్తామని దివ్య రాఘవేంద్రరావు హామీ ఇచ్చారు. కేఫ్‌లో సంభవించిన పేలుడు తక్కువ తీవ్రత కలిగిందని.. అందుకే ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని.. అందుకు దేవుడికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎవరికీ తీవ్రమైన గాయాలేమీ కాలేదని.. వారు 15 నుంచి 30 రోజుల్లో కోలుకుంటారని వెల్లడించారు.

# లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ తరఫున అక్షయ్ కుమార్, కంగనా రనౌత్..





2024: బాలీవుడ్ సెలబ్రిటీలు అక్షయ్ కుమార్, కంగనా రనౌత్.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. అధికార బీజేపీ తరఫున వీరిద్దరూ ఎన్నికల బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. బీజేపీ విడుదల చేయనున్న తొలి జాబితాలోనే వీరిద్దరి పేర్లు ఉండనున్నాయని పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్షయ్, కంగనా పోటీ చేసే నియోజక వర్గాలను కూడా ఎంపిక చేసినట్లు సమాచారం. ఇంతకీ వీళ్లిద్దరూ ఏ స్థానాల నుంచి పోటీ చేయనున్నారంటే? 2024: మరికొన్ని రోజుల్లో దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే దేశంలో ఎన్నికల హడావుడి ప్రారంభం అయింది. ఎప్పుడెప్పుడు ఎన్నికల సంఘం ఎలక్షన్ షెడ్యూల్ విడుదల చేస్తుందా అని రాజకీయ పార్టీలతోపాటు దేశ ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే అన్ని పార్టీలు అభ్యర్థుల వేట, పోటీ చేసే అభ్యర్థుల జాబితా, ఇతర పార్టీల నుంచి నేతలను తమ పార్టీలోకి చేర్చుకోవడం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అందరికంటే ముందే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి ఫస్ట్ లిస్ట్‌ను విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఇటీవలె సుదీర్ఘ భేటీ నిర్వహించింది. త్వరలోనే బీజేపీ అభ్యర్థుల తొలి జాబితా వెలువడనుంది. ఇందులో సెలబ్రిటీల పేర్లు కూడా ఉండనున్నట్లు వార్తలు వెలువడు తున్నాయి. బీజేపీ పార్టీకి.. మరీ ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీకి కంగనా రనౌత్, అక్షయ్ కుమార్ అనుకూ లంగా ఉంటూ.. ప్రభుత్వ నిర్ణయాలను సమర్థించడాన్ని మనం ఇప్పటికే ఎన్నోసార్లు చూశాం. ఈ క్రమంలోనే దేశంలోనే సెలబ్రిటీలుగా ఉన్న వారిద్దరినీ పార్టీలో చేర్చుకుని.. వారిని లోక్‌సభ బరిలో నిలపాలని బీజేపీ యోచిస్తోం ది. ఈ క్రమంలోనే త్వరలో విడుదల చేయనున్న ఫస్ట్ జాబితాలో వీరి పేర్లు ఉండే అవకాశాలు కన్పిస్తున్నా యి. ఇక అక్షయ్ కుమార్, కంగనా రనౌత్ పోటీ చేసే నియోజక వర్గాలను కూడా బీజేపీ హై కమాండ్ నిర్ణయించినట్లు కూడా కొన్ని నేషనల్ మీడియా కథనాలు వెల్లడించాయి. ఢిల్లీలోని చాందినీ చౌక్ నుంచి అక్షయ్ కుమార్‌ను ఎన్నికల బరిలోకి దించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ స్థానం నుంచి కంగనా రనౌత్‌ను నిలబెట్టే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇక బీజేపీ వైపు.. రాజకీయాల వైపు రానున్నట్లు కంగనా రనౌత్ గతం లో చేసిన కొన్ని వ్యాఖ్యలు చూస్తుంటే ఆమె ఎంట్రీ ఖాయంగానే కనిపిస్తోంది. అయితే కంగనా బీజేపీలో చేరితే స్వాగతిస్తామని గతంలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొనడం గమనార్హం. మరోవైపు.. అక్షయ్ కుమార్ కూడా పలు సందర్భాల్లో బీజేపీ ప్రభుత్వానికి, నరేంద్ర మోదీకి మద్దతుగా మాట్లాడటం విశేషం.

**ఢిల్లీలోని చాందినీ చౌక్ నుంచి అక్షయ్ కుమార్‌ను ఎన్నికల బరిలోకి దించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ స్థానం నుంచి కంగనా రనౌత్‌ను నిలబెట్టే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇక బీజేపీ వైపు.. రాజకీయాల వైపు రానున్నట్లు కంగనా రనౌత్ గతంలో చేసిన కొన్ని వ్యాఖ్యలు చూస్తుంటే ఆమె ఎంట్రీ ఖాయంగానే కనిపిస్తోంది.**

ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ కీలక భేటీ నిర్వహించింది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసేందుకు.. అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయనున్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఆ ఫస్ట్ లిస్ట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా 110 కి పైగా పేర్లు ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. చాలా చోట్ల సిట్టింగ్ ఎంపీలకే మళ్లీ టికెట్లు దక్కనున్నట్లు వార్తలు వినిపిస్తుండగా.. కొత్త వారికి, సెలబ్రిటీలు, సమాజంలో ప్రముఖులకు ఈసారి అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.



# నాకు మీ సపోర్ట్ కావాలి..



టాలీవుడ్ అగ్ర నిర్మాత నాగవంశీ అభిమానులను ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం ఎక్స్ వేదికగా అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్నాడు. టాలీవుడ్ అగ్ర నిర్మాత నాగవంశీ అభిమానులను ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం ఎక్స్ వేదికగా అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్నాడు. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. వాల్తేరు వీరయ్యతో 2023లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. ఇదిలావుంటే ఈ సినిమాలోని దబిడి దిబిడి సాంగ్‌పై నెట్టింటా ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీంతో మూవీపై కూడా నెగిటివ్ ట్రెండ్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై ఆసక్తి చూపించట్లేదు. ఇప్పటికే నందమూరి ఫ్యామిలీలో ఉన్న గొడవలతో బాలకృష్ణ, తారక్ దూరంగా ఉంటూ వస్తున్నారు. రీసెంట్‌గా దేవర సినిమా అప్పుడు కూడా బాలకృష్ణ ఎటువంటి రెస్పాన్స్ ఇవ్వకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. దీంతో బాలకృష్ణ డాకు మాహరాజ్‌ని టార్గెట్ చేస్తున్నారు తారక్ ఫ్యాన్స్.

అయితే ఈ వివాదం ముదురుతున్న నేపథ్యంలో మూవీకి సంబంధించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు నిర్మాత నాగ వంశీ. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం. అందరం ప్రశాంతంగా ఉండి మన సినిమా అతి పెద్ద బ్లాక్ బస్టర్ సక్సెస్ అవ్వటానికి ప్రయత్నిద్దాం. ప్రేమతో మీ నాగవంశీ అంటూ రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ట్విట్ వైరల్‌గా మారింది.



# 'భగవంత్ కేసరి' రీమేక్ కాదు..

గతేడాది గోట్ 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' సినిమాతో హిట్ అందుకున్న తమిళ అగ్ర నటుడు దళపతి విజయ్ ప్రస్తుతం హెచ్. వినోద్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. గతేడాది గోట్ 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' సినిమాతో హిట్ అందుకున్న తమిళ అగ్ర నటుడు దళపతి విజయ్ ప్రస్తుతం హెచ్. వినోద్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. దళపతి 69 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో పూజ హెగ్దే కథానాయికగా నటిస్తుండగా.. ప్రేమలు బ్యూటీ మమితా బైజు కీలక పాత్రలో నటించబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి గత కొన్ని రోజులుగా ఒక వార్త వైరల్ అవుతున్న విషయం తెలిసిందే.

టాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాలకృష్ణ భగవంత్ కేసరి సినిమాను దళపతి 69గా రీమేక్ చేస్తున్నట్లు.. ఇప్పటికే దీనికి సంబంధించిన తమిళం హక్కులను కూడా మేకర్స్ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఈ వార్తలపై దర్శకుడు హెచ్.వినోద్ క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా భగవంత్ కేసరి రీమేక్ కాదని.. ఇది ఒక ఒరిజినల్ కథ అని.. విజయ్‌కి ఈ చిత్రం పక్కా మాస్ కమర్షియల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ అవుతుందని తెలిపాడు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# కొత్త లుక్‌లో అల్లు అర్జున్..



సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌కి రెగ్యులర్ బెయిల్ లభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నేడు నాంపల్లి కోర్టుకు హాజరైన బన్నీ బెయిల్ పత్రాలు సమర్పించారు.

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌కి రెగ్యులర్ బెయిల్ లభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నేడు నాంపల్లి కోర్టుకు హాజరైన బన్నీ బెయిల్ పత్రాలు సమర్పించారు. న్యాయమూర్తి ముందు హాజరైన బన్నీ రూ.50 వేలు చొప్పున రెండు పూచీకత్తులకు సంబంధించిన పత్రాలను సమర్పించారు. అయితే బెయిల్ పత్రాలు సమర్పించడానికి వచ్చిన అల్లు అర్జున్ కొత్త లుక్‌తో దర్శనమిచ్చాడు. గత నాలుగు ఏండ్లుగా 'పుష్ప 2' సినిమా కోసమని గడ్డంతో పాటు జుట్టు పెంచిన అల్లు అర్జున్ తాజాగా అవి తీసేసి న్యూ లుక్‌తో దర్శనం ఇచ్చాడు. చాలా రోజులకు బన్నీ సాధారణ హెయిర్‌స్టైల్‌తో కనిపించడంతో ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్‌గా మారాయి. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన 'పుష్ప 2' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు అల్లు అర్జున్. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం రూ.1799 కోట్లకు పైగా గ్రాస్ వసుళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం అల్లు అర్జున్ త్రివిక్రమ్‌తో సినిమా చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో జులాయి, సన్ ఆఫ్ సత్యమూర్తి, అలా వైకుంఠపురంలో సినిమాలు వచ్చాయి. దీంతో మరోసారి ఈ కాంబోలో సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

## నాంపల్లి కోర్టులో బెయిల్ పూచీకత్తు పత్రాలు సమర్పించిన అల్లు అర్జున్


సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌కి రెగ్యులర్ బెయిల్ లభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నేడు నాంపల్లి కోర్టుకు హాజరైన బన్నీ బెయిల్ పత్రాలు సమర్పించారు. న్యాయమూర్తి ముందు హాజరైన బన్నీ రూ.50 వేలు చొప్పున రెండు పూచీకత్తులకు సంబంధించిన పత్రాలను సమర్పించారు. మరోవైపు రెండు నెలల పాటు ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ముందు వ్యక్తిగతంగా హాజరు కావాలని న్యాయస్థానం అల్లు అర్జున్‌ని ఆదేశించింది. పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. రేవతి మరణానికి అల్లు అర్జున్ కారణమంటూ ఆయనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదుచేసి అరెస్టు చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో ఆయనను పోలీసులు చంచల్ గూడ జైలుకు తరలించారు. అయితే హైకోర్టు మధ్యంతర బెయిల్‌తో ఆయన విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో రెగ్యులర్ బెయిల్ కోసం అల్లు అర్జున్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ కేసుపై శుక్రవారం విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు అల్లుకి రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేసింది.



# 'ఆర్‌సీ16' సెట్స్‌లో జాయిన్ అయిన మున్నాభయ్యా.!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం రామ్ చరణ్ 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఆర్‌సీ16 అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం రామ్ చరణ్ 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఆర్‌సీ16 అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ స్టార్ట్ అవ్వగా.. మైసూర్‌లో రామ్ చరణ్‌పై కీలకమైన సన్నివేశాలు తెరకెక్కించారు మేకర్స్. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు 'మీర్జాపూర్' వెబ్ సిరీస్‌లో మున్నాభాయ్యగా నటించిన దివ్యేందు శర్మ నటిస్తున్నట్లు చిత్రబృందం ఇంతకుముందే ప్రకటించింది. ఇదిలావుంటే తాజాగా ఆర్‌సీ16 షూటింగ్ సెట్స్‌లో మున్నాభాయ్య జాయిన్ అయినట్లు తెలుస్తుంది. షూటింగ్ సెట్స్‌లో దివ్యేందు శర్మతో బుచ్చిబాబు దిగిన ఫొటోలను చిత్రబృందం తాజాగా పంచుకుంది. ఇందులో కమెడియన్ నవీన్ కూడా ఉన్నాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.

మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌లో కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా..జాన్వీ కపూర్ కథానాయికగా చేస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు.



# ఆసుపత్రిలో కియారా?

బాలీవుడ్ నటి కియారా అద్వానీ అనారోగ్యం కారణంగా ముంబైలోని ఆసుపత్రిలో చేరినట్లు ఉదయం నుంచి వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటి కియారా అద్వానీ అనారోగ్యం కారణంగా ముంబైలోని ఆసుపత్రిలో చేరినట్లు ఉదయం నుంచి వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను ఆమె ప్రతినిధి ఖండించారు. కియారా అద్వానీ ఏ ఆసుపత్రిలో చేరలేదని.. ఆమె ఆరోగ్యంగానే ఉందని బిజీ షెడ్యూల్ కారణంగా విశ్రాంతి తీసుకోవాలని అనుకుందని అంతే తప్ప సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు ఫేక్ అని తెలిపారు. కియారా అద్వానీ నటిస్తున్న తాజా చిత్రం

గేమ్ ఛేంజర్. రామ్ చరణ్ కథానాయకుడిగా.. నటిస్తున్న ఈ సినిమాకు శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. దాదాపు 3 ఏండ్లకు పైగా షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే వరుస ప్రమోషన్స్‌లో పాల్గోంటుంది కియారా. రీసెంట్‌గా ఆరోగ్యం బాలేక గేమ్ ఛేంజర్ ట్రైలర్ ఈవెంట్‌కి కూడా రాలేదు ఈ అమ్మడు. ముంబై ప్రమోషన్స్‌లో పాల్గోంటున్న ఈ అమ్మడు ప్రస్తుతం విశ్రాంతి తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. దిల్ రాజు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, నాజర్, ప్రకాష్ రాజ్, సునీల్, జయరామ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.





# నాన్నని తొలిసారి టీవీలో చూసి

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఉపాసన దంపతుల గారలపట్టి క్లీంకార తన నాన్నని తొలిసారి టీవీలో చూసి ఎగ్జైట్ అయ్యింది. ఈ విషయాన్ని ఉపాసన ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఉపాసన దంపతుల గారలపట్టి క్లీంకార తన నాన్నని తొలిసారి టీవీలో చూసి ఎగ్జైట్ అయ్యింది. ఈ విషయాన్ని ఉపాసన ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. రామ్ చరణ్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన ఆస్కార్ విన్నింగ్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మేకింగ్‌కి సంబంధించి రీసెంట్‌గా డాక్యుమెంటరీ రూపంలో తీసుకు వచ్చిన విషయం తెలిసిందే. ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ బియాండ్ అంటూ ఈ డాక్యుమెంటరీ రాగా.. ప్రస్తుతం ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ డాక్యుమెంటరీని చూస్తున్న ఉపాసన అందులో రామ్ చరణ్ రావడంతో అక్కడే ఉన్న క్లీంకారను ఎవరని అడుగుతుంది. తొలిసారి నాన్నని టీవీలో చూడడంతో ఎగ్జైట్ అయ్యింది క్లీంకార. రామ్ చరణ్ నీ గురించి చాలా గర్వంగా ఉంది. గేమ్ చేంజర్ కోసం క్లీంకారతో పాటు మేము ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అంటూ ఉపాసన రాసుకోచ్చింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



# శ్రీవారిని దర్శించుకున్న జాన్వీ..

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ దర్శించుకుంది. అలనాటి అందాల తార శ్రీదేవి తనయ, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కు దైవభక్తి ఎక్కువన్న విషయం తెలిసిందే. ఖాళీ సమయం దొరుకుతే చాలు తిరుమలలో వాలిపోతుంటుంది. ముఖ్యంగా పుట్టినరోజు, సినిమా రిలీజ్‌లు, పండుగలు వంటి ప్రత్యేక సందర్భాల్లో వెంకన్న ఆశీస్సుల కోసం తిరుమల కొండకు వెళ్తుంటుంది. స్నేహితులు, బంధువులతో కలిసి ఏడుకొండలవాడిని దర్శించుకుంటుంది. తాజాగా ఇవాళ కూడా జాన్వీ వెంకన్నను దర్శించుకుంది. కొత్త ఏడాది సందర్భంగా స్నేహితుడు శిఖర్ పహారియా తో కలిసి శనివారం ఉదయం వీఐపీ

విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొంది. ఆలయానికి చేరుకున్న జాన్వీ కపూర్‌కు తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం సందర్భంగా జాన్వీ కపూర్ సంప్రదాయ లంగాఓనీలో ఎంతో అందంగా కనిపించింది. తిరుమల విజిట్‌కు సంబంధించిన ఫొటోలను జాన్వీ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. అందులో తిరుమల లడ్డూను తింటున్న ఫొటో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

# బ్రిటిష్ అకాడమీ అవార్డులకి నామినేట్ అయిన భారతీయ చిత్రం



భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌లో సత్తాచాటిన విషయం తెలిసిందే.

భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌లో సత్తాచాటిన విషయం తెలిసిందే. ఇప్పటికే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌తో పాటు గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయిన ఈ చిత్రం తాజాగా బాఫ్టా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) అవార్డులలో కూడా సత్తా చాటింది. బాఫ్టా 2025లో ఉత్తమ దర్శకుడి విభాగంతో పాటు బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ ఫిల్మ్ నాట్ ఇన్ ఇంగ్లీష్ విభాగాల్లో ఈ చిత్రం నామినేట్ అయ్యింది. ఈ విషయాన్ని బాఫ్టా అధికారికంగా ప్రకటించింది. విజేతల జాబితాను ఈ నెల 15న వెల్లడించనున్నారు అకాడమీ నిర్వాహకులు. ముంబయి నర్సింగ్ హోమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గతేడాది జరిగిన ప్రతిష్ఠాత్మక 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక గ్రాండ్ ప్రిక్స్ అవార్డును గెలుచుకుంది. మరోవైపు ఈ సినిమాను చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రశంస లు కురిపించాడు. మరోవైపు ఈ చిత్రం డిస్నీ ం హాట్ స్టార్ వేదికగా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది.



# ఎటెళ్లాలో అర్థంకాక..?

ఈ ముద్దుగుమ్మ ఇటీవలే ఎన్టీఆర్-ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధిం చిన అగ్రిమెంట్‌లో సంతకం చేసింది. తమ సినిమా పూర్తయ్యేంతవరకు మరో సినిమా చేయకూడదని ఒప్పందం సారాంశం. కథానాయిక రుక్మిణి వసంత్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి శాండిల్‌వుడ్‌లో బాగా హల్‌చల్ చేస్తున్నది. వివరాల్లో కెళ్తే.. ఈ ముద్దుగుమ్మ ఇటీవలే ఎన్టీఆర్-ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధించిన అగ్రిమెంట్‌లో సంతకం చేసింది. తమ సినిమా పూర్తయ్యేంతవరకు మరో సినిమా చేయకూడదని ఒప్పందం సారాంశం. ఇదిలావుంటే.. దీనికంటే ముందే 'కాంతార-2'కు కూడా సైన్ చేసింది. ఈ సినిమా అయ్యేంతవరకూ మరో సినిమా చేయకూడదని రిషబ్‌శెట్టి ఒప్పందం. దానిక్కూడా ఓకే అనేసి, అడ్వాన్స్ అందుకుంది. ఈ రెండు సినిమాలకే కాక, చిన్నాచితకా సినిమాలక్కూడా ఓకే చెప్పిందట. ఈ సినిమాలన్నీ ఈ ఏడాదే షూటింగ్స్ జరుపుకోనున్నాయి. దాంతో తీసుకున్న డబ్బుల్ని వెనక్కి ఇవ్వలేక, ఎటెళ్లాలో అర్థం కాక, బోనులో చిక్కుకున్న ఎలుకలా ఉక్కిరిబిక్కిరి అవుతున్నదట ఈ అందాల భామ. ఓ ప్లానింగ్ లేకుండా అగ్రిమెంట్లపై సంతకాలు చేసినందుకు అటు ప్రశాంత్‌నీల్, ఇటు రిషబ్‌శెట్టి ఈ ముద్దుగుమ్మపై కోపంగా ఉన్నారట. మరి ఈ సమస్యల నుంచి రుక్మిణి ఎలా బయటపడుతుందో చూడాలి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,